# 77 గణతంత్ర దినోత్సవ వేడుకలు...

**జాతీయ జెండాను ఆవిష్కరించిన భోగ శ్రావణి**



జగిత్యాల జనవరి 26 (వుదయం ప్రతినిధి) 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జగిత్యాల నియోజకవర్గ కార్యాలయం కమల నిలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి ఈసందర్భంగా డాక్టర్ శ్రావణి మాట్లాడుతూ భారతదేశ 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రజలందరికీ నా హృదయపూర్వక శు భాకాంక్షలు తెలియజేస్తున్నానని మన దేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా ఎదిగేందుకు పునాది వేసిన రాజ్యాంగ నిర్మాతలకు ఈ సందర్భంగా నివాళులర్పిస్తున్నానని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగ స్ఫూర్తితో ప్రతి పౌరుడికి సమాన హక్కులు అవకాశాలు కల్పించడమే మా లక్ష్యం అని మన రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోవాలని ఈ ఏడాది వేడుకలు కేవలం సైనిక శక్తిని మాత్రమే కాకుండా వందేమాతరం ద్వారా మన సాంస్కృతిక వారసత్వాన్ని ఆత్మ నిర్భర్ భారత్ ద్వారా మన భవిష్యత్తు లక్ష్యాలను ప్రపంచానికి చాటి చెప్పే విధంగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం మరింత అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ బీజేపీ అధ్యక్షులు కొక్కు గంగాధర్ జిల్లా ఉపాధ్యక్షులు మ్యాదరి అశోక్ జిల్లా మండల పట్టణ పదాధికారులు ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఉచిత రక్త పరీక్షల శిబిరం విజయవంతం...

**ఉచిత రక్త పరీక్షల శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి... ఎన్నం రాజశేఖర్...**



కోరుట్ల జనవరి 26 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ 3వ వార్డు మాదాపూర్ కాలనీలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారుఈ సందర్భంగా మాదాపూర్ కాలనీలో ఎన్నం రాజశేఖర్ సౌజన్యంతో ఆక్వాట్స్ పాత్ లాబ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, (ఎన్ ఏ బి ఎల్ అక్రిడేటెడ్ ల్యాబ్) ఆధ్వర్యంలో ఉచిత రక్త పరీక్షలు నిర్వహించారు సుమారు 200 మంది కాలనీ వాసులకు ఉచితంగా రక్త పరీక్షలు విజయవంతంగా నిర్వహించారు ఈకార్యక్రమంలో కాలనీ యూత్ సభ్యులు కాలనీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు ఈసందర్భంగా నిర్వాహకులు ఎన్నం రాజశేఖర్ మాట్లాడుతూ ఉచిత రక్త పరీక్షల శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు అనంతరం ఎన్నం లావణ్య రాజశేఖర్ లావణ్య మాట్లాడుతూ ముఖ్యంగా మన మహిళామణులు పాల్గొని రక్త పరీక్షలు చేసుకోవాలని సూచించారు ఈకార్యక్రమంలో ఎన్నం ఎర్రయ్య వాజిద్ శ్రీనివాస్ షకీర్ హాబీబ్ శేఖర్ మని సతీష్ మహేష్ సుమన్ గణేష్ రాకేష్ లయ శిరీష హారిక తదితరులు అలాగే లాబ్ సిబ్బంది ఉన్నారు

# 16వ వార్డులో గణతంత్ర దినోత్సవ వేడుకలు...



కోరుట్ల జనవరి 26 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ 16వ వార్డు రహీంపూర ప్రాంతంలో కామన్ మ్యాన్ సోషల్ వెల్ఫర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపిస్తూ దేశభక్తి భావాలను ప్రదర్శించారు ఈ సందర్భంగా వివిధ రంగాల్లో సేవలందిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్న పలువురు డాక్టర్లు సామాజిక కార్యకర్తలను శాలువాతో సన్మానించి వారి సేవలను ప్రశంసించారు సుమారు 500 లకు పైగా వార్డు ప్రజలు ఈ వేడుకల్లో పాల్గొని ఉత్సాహభరిత వాతావరణంలో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు వార్డు యువకులు అజాం ఖిజార్ హస్సన్ అత్తర్ రయ్యాన్ అనస్ ఇర్ఫాన్ పర్వేజ్ షహీద్ ముజమ్మిల్ అషు శాను జహేద్ ఆజ్జు కైఫ్ సల్మాన్ సుమర్ రిపోర్టర్ సామాజిక కార్యకర్త రియాజుద్దీన్ జగిత్యాల తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యత రాజ్యాంగ విలువలు సమానత్వం ఐక్యతపై వక్తలు ప్రసంగించారు

# సిద్దిపేటలో ఎస్ ఆర్ కె టెక్నో హై స్కూల్ 100 మీటర్ల త్రివర్ణ జెండా ర్యాలీ ?

**ప్రజల్లో దేశభక్తి ఉత్సాహం**




వుదయం , సిద్దిపేట ప్రతినిధి, జనవరి 26:సిద్దిపేట పట్టణంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎస్ ఆర్ కె టెక్నో హై స్కూల్ ఆధ్వర్యంలో అబ్బురపరిచే విధంగా 100 మీటర్ల పొడవైన త్రివర్ణ జెండా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ సిద్దిపేటలోని సీతారామాంజనేయ థియేటర్ నుంచి ప్రారంభమై అంబేద్కర్ చౌరస్తా ? నరసాపూర్ చౌరస్తా వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని త్రివర్ణ పతాకాన్ని మోసుకుంటూ దేశభక్తి నినాదాలతో ముందుకు సాగారు. ఎస్ ఆర్ కె స్కూల్ యాజమాన్యం మరియు స్కూల్ డైరెక్టర్ మామిడాల వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీ పట్టణ ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది.ర్యాలీ సాగుతున్నంత సేపు రహదారుల ఇరువైపులా నిలిచిన ప్రజలు విద్యార్థుల దేశభక్తిని అభినందిస్తూ సంతోషం వ్యక్తం చేశారు. కొందరు చప్పట్లు కొడుతూ, మరికొందరు సెల్‌ఫోన్లలో వీడియోలు తీస్తూ ఈ దృశ్యాలను చూసి మురిసిపోయారు. పట్టణమంతా దేశభక్తి వాతావరణంతో మార్మోగింది. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ మామిండ్ల వెంకటేష్, మాట్లాడుతూ, చిన్న వయసులోనే విద్యార్థుల్లో దేశభక్తి, జాతీయ భావాలను పెంపొందించడమే ఈ కార్యక్రమ లక్ష్యమని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో క్రమశిక్షణతో పాటు సమాజ పట్ల బాధ్యతను పెంచుతాయని అన్నారు. ఈ త్రివర్ణ జెండా ర్యాలీతో సిద్దిపేట పట్టణంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు మరింత వైభవంగా నిర్వహించబడగా, ఎస్ ఆర్ కె టెక్నో హై స్కూల్ విద్యార్థుల దేశభక్తి అందరి మనసులను గెలుచుకుంది.

# అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు.




కరీంనగర్, జనవరి 26 (వుదయం ప్రతినిధి): భారతదేశ రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శనీయమైనదని, అభివృద్ధికి నాంది అని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి అన్నారు. నగరంలోని అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ఏర్పాటు చేసిన గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జాతీయ నాయకుల చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ యొక్క నిర్విరామ కృషితో, మేధస్సుతో రూపొందించబడిన భారత రాజ్యాంగం ఇతర దేశాలకు స్ఫూర్తిగా నిలుస్తున్నదని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదన్నారు. నేడు మన భారతదేశ రాజ్యాంగం ద్వారానే అభివృద్ధి వైపు పయనిస్తుందన్నారు. ప్రజాస్వామ్య ఆశయాలను ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబిస్తుందని, కులమత బేధాలు లేకుండా సమాన అవకాశాలు కల్పించినటువంటి గొప్పనైనదన్నారు. పౌరుల హక్కులకు రక్షణ కల్పించేది రాజ్యాంగమేనని, శాసన, కార్యనిర్వాహక న్యాయవ్యవస్థలను సక్రమంగా నడిపించేదని గుర్తు చేస్తూ ప్రతి ఒక్కరూ రాజ్యాంగానికి లోబడి విధులు నిర్వర్తించాలని, దేశ ప్రగతికి చేయూతనివ్వాలని పేర్కొన్నారు. వేడుకల సందర్భంగా నిర్వహించిన పలు ప్రతిభ పాటవ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యాభివృద్ధికై, సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెడుతున్నాయని, ఆ పథకాలను ప్రజలకు తెలియపరచడమే కాకుండా విజయవంతంగా అమలైనందుకు సహకారం అందించాలని గుర్తు చేశారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను అలరించాయి. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాల్స్, సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రాంతి స్కూల్ గణతంత్ర వేడుకల్లో హరీష్ రావు ? చదువుతో పాటు ఆరోగ్యం సామాజిక స్పృహ అవసరం



వుదయం , సిద్దిపేట ప్రతినిధి, జనవరి 26:సిద్దిపేట పట్టణంలోని క్రాంతి స్కూల్లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజే గణతంత్ర దినోత్సవమని తెలిపారు. రాజ్యాంగం అందరికీ సమాన హక్కులు కల్పించిందని పేర్కొన్నారు. చదువు అనేది కేవలం మార్కులు, ర్యాంకుల కోసమే కాదని, విద్యార్థుల్లో సామాజిక స్పృహ, శారీరక దృఢత్వం, ఆరోగ్యంపై అవగాహన కూడా ఉండాలన్నారు. ఈ దిశగా క్రాంతి స్కూల్ ముందువరుసలో ఉందని ప్రశంసించారు. గణతంత్ర వేడుకల్లో భాగంగా విద్యార్థినీ విద్యార్థులు స్కేటింగ్ చేస్తూ జాతీయ జెండాలు పట్టుకొని పట్టణంలో ప్రదర్శన ఇవ్వడం అందరినీ ఆశ్చర్యపరిచిందని అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో క్రమశిక్షణతో పాటు సామాజిక బాధ్యతను పెంపొందిస్తాయని చెప్పారు. అందరూ డాక్టర్లు, ఇంజనీర్లు కావాలనే ఆలోచనకే పరిమితం కాకుండా, అన్ని రంగాల్లో అవకాశాలు ఉన్నాయని, విద్యార్థులు పెద్ద కలలు కనాలని, ఆ కలలను నిజం చేసుకునే లక్ష్యంతో ముందుకు సాగాలని సూచించారు. సిద్దిపేట పరిశుభ్రతలో మేటి పట్టణమని, నిత్యం ''శుద్ధి పేట''గా వెలుగొందాలన్నారు. ఆరోగ్యం, ఆకుపచ్చ వాతావరణం, అభివృద్ధి దిశగా సిద్దిపేటను తీసుకెళ్లేందుకు విద్యార్థులు తమ మిత్రులకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. చదువుతో పాటు ఆరోగ్యం, సామాజిక బాధ్యతపై అవగాహన కల్పిస్తున్న క్రాంతి స్కూల్ యాజమాన్యాన్ని హరీష్ రావు, అభినందించారు.

# విద్యార్థి దశ ఉండే దేశభక్తి అలవర్చుకోవాలి



.మంథని, జనవరి 26: విద్యార్థి దశ నుండే దేశభక్తి అలవర్చుకోవాలని పోతారం సర్పంచ్ ఎడ్ల ఆదిత్య పేర్కొన్నారు. సోమవారం మంథని మండలం పోతారం గ్రామంలో సర్పంచ్ ఎడ్ల ఆదిత్య ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సర్పంచ్ ఆదిత్య జెండా ఆవిష్కరించారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు సర్పంచ్ ఆదిత్య బహుమతులు ప్రధానం చేశారు. తన సొంత ఖర్చులతో విద్యార్థులకు ఆయన బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... దేశభక్తి ప్రతి ఒక్కరు చిన్ననాటి నుండి అలవర్చుకోవాలని, ప్రపంచ రాజ్యాంగాలలో అతిపెద్ద లిఖిత రాజ్యాంగం భారతదేశ రాజ్యాంగం అని ఆయన విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ దాసరి వెంకటస్వామి, పాలకవర్గ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయిని, ఉ పాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# డా.బి.ఆర్.అంబేద్కర్ యువజన సంఘం బాలపెల్లిలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



జగిత్యాల రూరల్ జనవరి 26 (వుదయం విలేఖరి): జగిత్యాల రూరల్ మండలంలోని బాలపెల్లి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సంఘం భవనం వద్ద సోమవారం 77 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండా ఆవిష్కరణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు మెడపట్ల చంద్రశేఖర్ జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు,అంగన్వాడీ కేంద్రాల విద్యార్థుల,ఉపాధ్యాయులు మరియు కాలనీ ప్రజలు ముక్తా కంఠంతో జాతీయ గీతాన్ని ఆలపించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా అందరికీ స్వీట్స్ పంపిణీ చేసి చేసారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉప అధ్యక్షుడు మెడపట్ల రమేష్,కోశాధికారి ధరూరీ రాజేందర్,సలహాదారు తోట గంగరాజం,సభ్యులు గంగరాజం,తిరుపతి,గంగాధర్,సునీల్,శశి కుమార్,సురేష్,విజయ్ గణేష్,నరేష్,రాజేందర్,హరీష్,అభిషేక్,రాంషి తదితరులు పాల్గొన్నారు.

# 13వ వార్డులో జాతీయ జెండా ఆవిష్కరణలో జువ్వాడి బ్రదర్స్



కోరుట్ల జనవరి 26 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణంలోని 13 వ వార్డులో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు లు విచ్చేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు..

**77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ... కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు**



కోరుట్ల జనవరి 26 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ బస్టాండ్ ఇన్ గేట్ దగ్గర 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరణ చేపట్టారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ఇట్లు విచ్చేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు ఈ సందర్భంగా జువాడి బ్రదర్స్ అనేక పోరాటాలు బలిదానాల వలన భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందని తెలిపారు బ్రిటిష్ వారిని మన దేశం నుండి తరిమి కొట్టడానికి భారతదేశానికి స్వాతంత్రం సాధించడానికి మహాత్మాగాంధీ సుభాష్ చంద్రబోస్ భగత్ సింగ్ నెహ్రూ సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇలా ఎంతోమంది సమరయోధుల పోరాట ఫలితం పల్లె స్వాతంత్రం సాధించుకున్నామన్నారు మహాత్మా గాంధీ తన ప్రాణాలకు సైతం తెగించి ఉప్పు సత్యాగ్రహాన్ని విదేశీ వస్తువుల బహిష్కరించే కార్యక్రమాల్లో బ్రిటిష్ వారిని ఎదిరించి పోరాడారు ఈరోజు మనం అనుభవిస్తున్న ఈ స్వేచ్ఛ స్వాతంత్రం ఆ సమరయోధుల త్యాగపలమైన అన్నారు స్వాతంత్రం వచ్చిన తర్వాత ఎన్నో సంవత్సరాలు గడుస్తున్నా కూడా కొన్ని విషయాలను మనం విడిచిపెట్టలేదన్నారు ప్రపంచ దేశాలు అన్ని అభివృద్ధి వైపు పరుగులు పెడుతుంటే మనదేశంలో మాత్రం కులాలను మతాలను విడదీసి రాజకీయ పబ్బం గడుపుతున్నారు మనం తినే ఒక్కో మేతుకు ఎంతోమంది త్యాగ ఫలితం అని గుర్తు చేసుకోవాలని జనవరి 26 వారిని గుర్తు చేసుకోవడం కాదు మనం చేయాల్సిన పని మన దేశ అభివృద్ధి చేస్తూ ప్రపంచ దేశాల్లో ముందుకు వెళ్లడమే మనం వారికి ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజాం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు




వుదయం, సిద్దిపేట ప్రతినిధి, జనవరి 26:సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే శ్రీ హరీష్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం, రాజ్యాంగ విలువలు ప్రతి పౌరుడు గౌరవించాలని అన్నారు. ముఖ్యంగా విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని సమాజ అభివృద్ధికి తోడ్పడే బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని సూచించారు. అనంతరం సిద్దిపేట ప్రభుత్వ హై స్కూల్ (బాయ్స్) విద్యార్థులకు డిజిటల్ కంప్యూటర్ విద్యకు సంబంధించిన పుస్తకాలను పంపిణీ చేశారు. సిద్దిపేట జిల్లా పదవ తరగతిలో ప్రథమ స్థానంలో నిలిచే విధంగా విద్యార్థులు కష్టపడి చదవాలని ప్రోత్సహించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించేలా బోధన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,

పాఠశాల ప్రిన్సిపల్, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేట జిల్లా పురోగతికి నడుం బిగిద్దాం .. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్

**నారాయణపేట టౌన్ వుదయం**



నారాయణపేట జిల్లా పురోగతికి అందరం నడుం బిగించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కోరారు. సోమవారం77వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నారాయణపేట జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ ముఖ్య అతిథిగా విచ్చేసి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు.

వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షే మ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధిం చిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా తెలియజేశారు. మైదా నంలో ఏర్పాటు చేసిన వివిధ శాఖల స్టాల్స్ ను పరిశీలిం చారు. ఎస్.పి.డాక్టర్ వినీత్ అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను అడిషనల్ ఎస్పీ రియాజ్ హోల్ హక్ , డి.ఎస్.పి. లింగయ్య, ఆర్డీవో రామచం దర్ నాయక్, జిల్లా గ్రంథాల య సంస్థల చైర్మన్ వార్ల విజయకుమార్, మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, జిల్లా మత్స్య శాఖ అధ్యక్షుడు కాంత్ కుమా ర్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.అంతకుముందు కలెక్టర్ కార్యాలయంలో, జిల్లా పరిషత్ కార్యా లయం లో జిల్లా కలెక్టర్ మువ్వన్నెల జెండా ఆవిష్కరించారు.

# ఊర్కొండ మండల సర్పంచుల సంఘం అధ్యక్షులుగా జర్పులవత్ రమేష్ నాయక్ ఏకగ్రీవం

**ఊర్కొండ, వుదయం**



ఊర్కొండ: ఊరుకొండ మండల సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షులుగా గుండ్లగుంటపల్లి ఏకగ్రీవ సర్పంచిగా ఎన్నికైన జర్పులవత్ రమేష్ నాయక్ ను సోమవారం మండలంలోని పలు గ్రామాల సర్పంచులు మండల కేంద్రంలో ఎన్నుకున్నారు. అనంతరం మండల అధ్యక్షులుగా ఎన్నికైన రమేష్ నాయక్ ను సర్పంచులు హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలోని పలు సమస్యలపై జనహృదయనేత అభివృద్ధి ప్రదాత స్థానిక ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపేవిధంగా కృషి చేస్తానని తెలిపారు.మద్దతు తెలిపిన గౌరవ సర్పంచులు1. రుక్మారెడ్డి – గుడిగానిపల్లి 2. రేణమ్మ తిరుపతయ్యా – తిమ్మన్నపల్లి 3. సోనీ నరసింహ – జగబోయిన్ పల్లి 4. అంజమ్మ హనుమంతు – బాల్యలోక్య తండా 5. శైలజ శ్రీశైలం గారు – నర్సంపల్లి 6. మహేష్ – రాచాల పల్లి 7. బంగారు – రేవల్లి8. అలివేలు ఆంజనేయులు – రాంరెడ్డి పల్లి 9. తిరుపతమ్మ శివయ్య – బొమ్మరాసిపల్లి 10. మ్యకల మంజుల శ్రీనివాసులు – ఊర్కొండ11. శేఖర్ యాదవ్ – జకినాలపల్లి.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**అందోల్, వుదయం**

మండల కేంద్రం తో పాటు పరిసర గ్రామాలలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా అల్లాదుర్గంలో డాన్ బోస్కో స్కూల్ చెందిన విద్యార్థులు చిన్నారులు గ్రామంలో పలు వీధులలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాఠశాలలో చిన్నారులతో ఆటపాటలు కార్యక్రమాలు నిర్వహించారు. పోలీస్ స్టేషన్ శంకర్,ఎంపీడీవో వేద ప్రకాష్ రెడ్డి , విద్యుత్ శాఖ ఏ ఈ నవాజ్, ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగమణి, వ్యవసాయ శాఖ, పశుగణాభివృద్ధి శాఖ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ సారిక, రాంపూర్లో అంగన్వాడి టీచర్ సైదా బేగం,యువజన సంఘాలు, తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ మల్లయ్య జెండా ఎగురవేశారు.

# శ్రీ భావన ఋషి పద్మశాలి భవనంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సంగారెడ్డి జిల్లా, వుదయం**



77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని అమీన్పూర్ పట్టణ పద్మశాలి సంఘం, అమీన్పూర్ మండల పద్మశాలి సంఘం మరియు అమీన్పూర్ యువజన పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ శ్రీ భావన ఋషి పద్మశాలి భవనంలో ఉదయం 9 గంటలకు ప్రారంభమైంది.ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా గౌరవ అధ్యక్షులు శ్రీ మాకం మల్లేష్ గారు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమాన్ని గౌరవ అధ్యక్షులు కోకల శ్రీనివాస్, అడెల్లి రవీందర్, మాకం మల్లేష్ గార్ల నేతృత్వంలో నిర్వహించారు. పతాకావిష్కరణ అనంతరం పలువురు నాయకులు గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రసంగించారు. రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ ఐక్యత, సమానత్వం, ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ పట్టణ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి ఆనందపు మహేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కుంట్ల యెల్లప్ప, మాజీ అధ్యక్షులు మసుర ఆగమయ్య, ముఖ్య సలహాదారులు గోనె లింగం, ఉపాధ్యక్షులు భామిని జోగినాథ్, బత్తుల కనకారావు, ముంద్రాతి సురేష్, అలాగే చెన్న బాల కృష్ణ, సంబారి నాగరాజు, కందుగట్ల శ్రీనివాస్, మాకం బిక్షపతి, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అలాగే అమీన్పూర్ మండల పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి చెన్న మోహన్, ఉపాధ్యక్షులు ఉడుత ఆనంద్ కుమార్, పొన్న ప్రభాకర్, వేముల మల్లేశం, నల్ల లింగయ్య, పాండు రంగం, ఎనగందుల గంగాధర్, పట్నం కృష్ణ పాల్గొన్నారు. అమీన్పూర్ యువజన పద్మశాలి సంఘం అధ్యక్షులు గోప శ్రీ విష్ణు, మాజీ అధ్యక్షులు భోగ రఘు, ప్రధాన కార్యదర్శి మాకం చంద్రశేఖర్, మాకం తరుణ్తో పాటు పెద్ద సంఖ్యలో పద్మశాలి కుల బాంధవులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం దేశభక్తి నినాదాలు, ఐక్యత సందేశాలతో ఉత్సాహంగా ముగిసింది.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**మహబూబ్ నగర్, వుదయం**



భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ముఖ్య అతిథిగా విచ్చేసి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా తెలియజేశారు. మహబూబ్ నగర్ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస రెడ్డి, ఎస్.పి.డి జానకి, అదనపు కలెక్టర్లు శివేంద్ర ప్రతాప్,మధుసూదన్ నాయక్, అదనపు ఎస్.పి. ఎన్.బి.రత్నం, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. అంతకుముందు క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, మువ్వన్నెల జెండా ఆవిష్కరించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో... సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. కలెక్టరేట్ ఏ.ఓ సువర్ణ రాజ్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# జాతీయ జెండాను ఆవిష్కరించిన లింగంపల్లి శ్రీనివాసరావు

**జయశంకర్ భూపాలపల్లి, వుదయం :**



గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా బిఆర్ఎస్ పార్టీ మహాదేవపూర్ మండల అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాసరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు సోమవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహాదేవపూర్ మండల కేంద్రంలో బస్టాండ్ సమీపంలో ఏర్పాటుచేసిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పార్టీ మండల అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాసరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రజలందరికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భారత రాజ్యాంగం అందించిన హక్కులు, స్వేచ్ఛలు ప్రతి పౌరుడికి సమానమని ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగాల ఫలితంగా నేడు స్వేచ్ఛగా పరిపాలన కొనసాగించుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీపతి బాపు, పెండ్యాల మనోహర్, తడకల రమేష్, ఆన్కారి ప్రకాష్, కదార్ల శంకర్, అలీమ్, మేసినేని రవీందర్ రావు, కూర తోట రాకేష్, వెన్నంపల్లి మహేష్, మహిళా నాయకురాలు కేదారి గీత తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

**వెల్దండ, వుదయం**



మండల పరిధిలోని కొట్ర గ్రామానికి చెందిన వసంతపు వెంకటయ్య (55) విద్యుత్ ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వెల్దండ ఎస్ ఐ కురుమూర్తి తెలిపారు.. వెల్దండ ఏస్ ఐ కురుమూర్తి తెలిపిన వివరాల ప్రకారం..గత నెల 21 న వ్యవసాయ పొలంలో మరమ్మతు కు గురైన ట్రాన్స్ ఫార్మర్ వద్ద హెడ్ పీస్ వేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ ప్రమాదం తో తీవ్రంగా గాయపడి హైదరాబాద్ లోని ఆసుపత్రి లో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్ఐ కురుమూర్తి తెలిపారు. వెంకటయ్య భార్య తిరుపతమ్మ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు



మరికల్ ధన్వాడ మండల కేంద్రంలోని మరియు వివిధ గ్రామాలలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ ప్రైవేటు ఆఫీసులలో మరియు ప్రభుత్వ ప్రైవేటు వివిధ కార్యాలయం పాఠశాలలను ఘనంగా జరుపుకున్నారు విద్యార్థులు తెల్లవారిన జామున లేసి వివిధ వేషా దారుణతో వీరి వీరి జెండా పండుగ స్వాతంత్ర సమరయోధుల నిదానాలతో మారు మోగింది. మాత్మ గాంధీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటోలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

బ్రిటిష్ వారితో ఎందరో మహానుభావులు పోరాటం చేసి తెచ్చిన గణతంత్ర వేడుకలు గుర్తు చేసుకున్న ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు ఉపాధ్యాయులు మరియు వివిధ సంస్థల పని చేసే అధికారులు తో పాటు విద్యార్థులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నాడు.

# పేటలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు




**నారాయణపేట, వుదయం**

నారాయణపేట జిల్లా కేంద్రంలో నీ వివిధ పార్టీ, ప్రభుత్వ, ఆటో స్టాండ్ లలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బిజెపి కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. కొత్త బస్టాండ్ ఆవరణలోని ఆటో స్టాండ్ లో రఘువీర్ యాదవ్, డిపిఆర్ఓ కార్యాలయంలో రషీద్, ఈ వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జాతీయ జెండాను ఆవిష్కరించారు. బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు నాగురావు నామాజీ, కే.రతంగ్ పాండు రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు, అధికారులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.రాజ్యాంగ స్ఫూర్తితో అందరూ నడుచుకొని దేశ పురోగతిలో పాలు పంచుకోవాలని కోరారు.మన రాజ్యాంగం ప్రపంచానికే ఆదర్శం అన్నారు.

ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు లక్ష్మి శ్యామ్ సుందర్,సిద్ది వెంకట్ రాములు, రఘువీర్ యాదవ్, నందు నామాజీ, మిర్చి వెంక టయ్య, శ్యాంసుందర్ గౌడ్, కృష్ణ, పోషల్ వినోద్ మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు. ఆటో స్టాండ్ లో యూనియన్ నాయకులు నారాయణ రెడ్డి, జమీర్ లతో పాటు మాజీ కౌన్సిలర్ కుంటిమారి నర్సింలు ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అయిజ తహశీల్దార్ ఎన్ జ్యోతి

**అలంపూర్, వుదయం**



జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజ మండల కేంద్రం లో తహసిల్దార్ ఎన్ జ్యోతి 77వ గణతంత్ర దినోత్సవం ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలో77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా తహశీల్దార్ ఎన్ జ్యోతి పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల కృషి ఫలితంగానే మనకు స్వాతంత్ర్యం వచ్చిందని గుర్తు చేశారు. అలాగే బాబా సాహెబ్ డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ నిర్మించిన భారత రాజ్యాంగం ఈరోజు నుండే అమలులోకి వచ్చిందని అన్నారు. అంబేద్కర్ ఎంతో ముందు చూపుతో రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులను కల్పించారని పేర్కొన్నారు. భారత దేశ పౌరులందరూ రాజ్యాంగాన్ని గౌరవించాలని, ప్రతీ ఒక్కరూ బాధ్యతగా నడవాలని, మనం చేసే ప్రతీ పనిలో భారత జాతి మనుగడకు దేశభక్తి అవసరమని, గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు, పట్టణ ప్రజలు, కార్యాలయ సిబ్బంది, ప్రజాసంఘాలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ రిపబ్లిక్ డే వేడుకల్లో సింగిల్ విండో సీఈవో

**అలంపూర్, వుదయం**



జోగులాంబ గద్వాల జిల్లాఅయిజ సింగిల్ విండో సీఈవో మల్లేశ్ కు కేంద్ర ప్రభుత్వం నుంచి అరుదైన ఆహ్వానం దక్కింది. గణతంత్ర దినోత్సవ వేడుక ల్లో పాల్గొనేందుకు ఆయన ఢిల్లీ వెళ్లారు. రాష్ట్రపతి భవన్ పరేడ్ గ్రౌండ్లో జరిగిన వేడుకలను ప్రత్యక్షంగా వీక్షించారు. జాతీయ స్థాయిలో ఈ గౌరవం దక్కడం పట్ల మల్లేశ్ సంతోషం వ్యక్తం చేయగా, కార్యాలయ సిబ్బంది, గ్రామస్తులు ఆయనను అభినందనలతో ముంచెత్తారు.

# జోగులాంబ విద్యుత్ ఆర్టిజన్ నూతన జేఏసీ ఏర్పాటు

**గద్వాల,వుదయం**



విద్యుత్ సంస్థలో 23 వేల మంది ఆర్టిజన్ ఉద్యోగులకు ఏపీ ఎస్ సి బి రూల్స్ వర్తింపచేసి, కన్వర్షన్ చేయాలని డిమాండ్ తో సోమవారం గద్వాల పట్టణంలోని టీఎన్జీవో భవనం నందు ఏర్పాటుచేసిన సమావేశంలో తొమ్మిది యూనియన్ల ఉద్యోగులు జేఏసీగా ఏర్పడి నూతన కమిటీ ఎన్నుకున్నారు. జిల్లా చైర్మన్ గా శివ ప్రసాద్, కో చైర్మన్ గా పరుమాల రాజు, కన్వీనర్ లుగా ఆకుల సతీష్ కుమార్, ఎండీ రఫీ, కో కన్వీనర్ లుగా రాజేంద్ర కుమార్, లోకేశ్వర్ రెడ్డి, కోశాధికారి గా సుధాకర్, జాయింట్ సెక్రటరీలుగా అనంత రెడ్డి, రాఘవేంద్రరావు, జయ రాములను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ శివ ప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర విద్యుత్ సంస్థలో సుమారు 23 వేల మంది ఆర్టిజన్ ఉద్యోగులు 20 30 సంవత్సరాలుగా సంస్థలో ప్రాణాలకు తెగించి విద్యుత్ సరఫరా నిరంతరంగా కొనసాగిస్తున్న ఆర్టిసన్ ఉద్యోగులు సేవలందిస్తున్నారు. ఇప్పటి వరకు ఇలాంటి పదోన్నతులు ఏపీఎస్సీబీ రూల్స్ అమలు చేయకుండా, బ్రిటిష్ పాలన నాటి పాత స్టాండింగ్ ఆర్డర్స్ ఆధారంగా పాలన కొనసాగించడం ఆర్టిజన్ ఉద్యోగులకు తీవ్ర అన్యాయం చేస్తూ ప్రజాస్వామ్య విరుద్ధం అని త్వరలో జేఏసీ మా డిమాండ్లు పరిష్కరించకపోతే ఉద్యమానికి సిద్ధం అని ప్రకటించారు. ప్రధాన డిమాండ్లు ఆర్టిజన్ ఉద్యోగులకు తక్షణమే స్పష్టమైన క్యాడర్, డిసిగ్నేషన్ ప్రకటించాలి. ఏపీ ఎస్ ఈ బి రూల్స్ వెంటనే అమలు చేయాలి. ఆర్టిజన్ ఉద్యోగులకు పదోన్నతులు మరియు ప్రమోషన్ కల్పించాలి. బ్రిటిష్ కాలం నాటి స్టాండింగ్ ఆర్డర్స్ ను పూర్తిగా రద్దుచేసి ఆర్టిజన్ ఉద్యోగులకు న్యాయం చేయాలి. ఈ డిమాండ్లపై ప్రభుత్వం, యాజమాన్యం ఇంకా మౌనం వహిస్తే రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు, ధర్నాలు, చలో విద్యుత్ కార్యాలయాలు, సమ్మెలు చేపడితే దానికి పూర్తి బాధ్యత ప్రభుత్వమే వహించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఆర్గనైజర్ సైదులు, ఉమ్మడి జిల్లా చైర్మన్ జాకీర్, కోశాధికారి గోపాల్, నాగరాజు, ఆర్టిజన్ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# జెండా ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ మోహన్ రెడ్డి



**గద్వాల, వుదయం**

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. గద్వాల శాసన సభ్యుడు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతులు మీదుగా జాతీయ జెండా ఎగరవేశారు. గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.విద్యార్థిని, విద్యార్థులకు ఎమ్మెల్యే సతీమణి నోట్ పుస్తకాలను బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి, ప్రజాప్రతినిధులు జిల్లా సీనియర్ పార్టీ సీనియర్ నాయకులు, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత రక్తదాన శిబిరం



**అలంపూర్, వుదయం**

గణతంత్ర దినోత్సవ సందర్భంగా అయిజ మండలం ఎక్లాస్పూర్ గ్రామంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ డి.ఎమ్.డి తాహెర్ ఆధ్వర్యంలో ఉచిత రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరం లో గ్రామ యువకులు ఉత్సాహంగా పాల్గొని రక్త దానం చేశారు. చిన్న గ్రామంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడానికి సహకరించిన యువకులందరికీ రెడ్ క్రాస్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ నాగన్న ,మెడికల్ ఆఫీసర్, సిబ్బంది, మహేష్, గణేష్, వీరేష్, విజయ్, నాగన్న, దేవన్న తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తాం



**అలంపూర్, వుదయం**

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజ మున్సిపాలిటీ పరిధిలోని 7 వార్డ్ లో స్థానిక కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి పవిత్రమ్మ తో కలిసి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలోబుడగ జంగాల కాలనీ సమరసింహారెడ్డి ఆశీస్సులతో ఏర్పాటు చేసి, ఇండ్లను కట్టించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆరోజు ఏ విధంగా అయితే మీకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉందో, ఇప్పుడు మన పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే దానికి డబల్ గా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మొన్ననే 86 లక్షలు శాంక్షన్ చేయించి ఈ కాలనీలో సిసి రోడ్లు, డ్రైనేజీ లాంటి అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేయడం జరిగిందన్నారు. గత 10 ఏళ్లలో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు కాలనీలో ఎలాంటి అభివృద్ధి చేయలేదని మండిపడ్డారు. త్వరలో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే, అభివృద్ధి ఏంటో చూపిస్తామని అన్నారు.

# నరేంద్ర మోడీ నాయకత్వంలో విశ్వగురుగా భారత్- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడెల్లి రవీందర్

**సంగారెడ్డి జిల్లా, వుదయం**



నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత దేశం విశ్వగురు గా మారనుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెల్లి రవీందర్ పేర్కొన్నారు. ఘనతంత్ర దినోత్సవం పునస్కరించికొని బీరం గూడ చౌరస్తా లో జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ భరతదేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తూ పేదలకు సంక్షేమ కార్యక్రమం అమలు చేస్తూ దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ ప్రపంచ దేశాలకు భారత్ ను విశ్వగురు గా చూపిస్తున్న నరేంద్ర మోడీ అభినందనీయుదని తెలిపారు. ఈకార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడెల్లి రవీందర్ ఎడ్ల రమేష్ బీరంగూడ డివిజన్ కన్వీనర్ ఆగరెడ్డి ప్రధాన కార్యదర్శి రమేష్ రెడ్డీ , శ్రవణ్ , లక్ష్మణ్ గుప్త, బంటు , ప్రవీణ్ వీరేష్ లక్ష్మయ్య , శ్రీధర్, జీతప్ప మొదలగు వారు పాల్గొన్నారు. బీజేపీ కార్యలయంలో బీజేపీ కన్వినర్ ఆగరెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు.

# రాజ్యాంగం ఫలితమే గణతంత్ర దినోత్సవం సర్పంచ్ కాయితి ఆశాదీప్ రెడ్డి

**కల్వకుర్తి, వుదయం**



మండలంలోని తాండ్ర గ్రామంలో 77 వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు,గ్రామ పంచాయతీ కార్యాలయ సిబ్బంది జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కాయితి ఆశాదీప్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల కృషి ఫలితంగానే మనకు స్వాతంత్ర్యం వచ్చిందని గుర్తు చేశారు. అలాగే బాబాసాహెబ్ డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ నిర్మించిన భారత రాజ్యాంగం ఈరోజు నుండే అమలులోకి వచ్చిందని అన్నారు. అంబేద్కర్ ఎంతో ముందు చూపుతో రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులను కల్పించారని పేర్కొన్నారు. భారత దేశ పౌరులందరూ రాజ్యాంగాన్ని గౌరవించాలని,ప్రతీ ఒక్కరూ బాధ్యతగా నడవాలని, మనం చేసే ప్రతీ పనిలో భారత జాతి మనుగడకు దేశభక్తి అవసరమని,గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సాయి లీల,గ్రామ ఉప సర్పంచ్ సరిత విజయ్, గ్రామ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# జనం సాక్షి క్యాలెండర్ ఆవిష్కరించిన నారాయణఖేడ్ ఎంపీ సురేష్ షెట్కర్

**అందోల్, వుదయం**



జనం సాక్షి దినపత్రిక నూతన క్యాలెండర్ను సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ఎంపీ సురేష్ షెట్కర్ చేతుల మీదుగా సోమవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనం సాక్షి దినపత్రిక ప్రజాదరణ పొందుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలుచుందని తెలిపారు.సామాన్య ప్రజల గొంతుకగా నిలిచి జనం సాక్షి పత్రిక విలువ కాపాడుతున్నదని తెలిపారు. భవిష్యత్తులో ఇంకా ఎదగాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో జనం సాక్షి ప్రశాంత్, రేగోడు మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ గున్న సంగమేశ్వర గుప్తా, పీసీసీ మెంబర్ శంకరయ్య స్వామి, సంతు పాటేల్, మనూర్ మండల ప్రెసిడెంట్ సుభాష్ రావు, చాప్టర్ మాజీ ఉపసర్పంచ్ నారాయణ రెడ్డి, బషీరామ్ రాథోడ్ పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలలో ఆకట్టుకున్న శకటాల ప్రదర్శన

**మహబూబ్ నగర్, వుదయం**



77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మహబూబ్‌నగర్ జిల్లా పరేడ్ గ్రౌండ్ మైదానంలో ఘనంగా నిర్వహించిన వేడుకల్లో వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా ప్రదర్శించిన శకటాలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షే మ పథకాలు, ప్రజలకు అందుతున్న సేవలను ప్రతిబింబించే విధంగా ఈ శకటాలను రూపొందించారు. ఈ శకటాల ప్రదర్శనలో వ్యవసాయ శాఖ, పౌర సరఫరాల శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ, పురపాలక శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, విద్యుత్ శాఖ, అగ్నిమాపక శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, అటవీశాఖలు పాల్గొని తమ శాఖల పని తీరును వినూత్నంగా ప్రదర్శించాయి. రంగురంగుల అలంకరణలు, సందేశాత్మక నమూనాలు, సృజనాత్మక ఆవిష్కరణలతో శకటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.శకటాల ప్రదర్శనలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన శాఖలకు బహుమతులు ప్రకటించారు. ఇందులో పురపాలక శాఖ శకటానికి ప్రథమ బహుమతి లభించగా, వైద్య ఆరోగ్య శాఖ శకటానికి ద్వితీయ బహుమతి అందింది. అగ్నిమాపక శాఖ శకటానికి తృతీయ బహుమతి లభించింది. ఆయా సంబంధించిన శాఖ అధిపతులు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు.ఈ శకటాల ప్రదర్శన ద్వారా ప్రభుత్వ శాఖలు చేపడుతున్న కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన పెరిగిందని, గణతంత్ర దినోత్సవ వేడుకలకు ప్రత్యేక శోభ చేకూరిందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందించడమే లక్ష్యం: జిల్లా కలెక్టర్

**గద్వాల, వుదయం**

ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ అందించడమే లక్ష్యంగా జోగులాంబ గద్వాల జిల్లా అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలకు జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ ముఖ్యఅతిథిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకు ముందు పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం పలువురు ప్రజా ప్రతినిధులను, పుర ప్రముఖులను, అధికారులను కలిసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచంలోనే గొప్ప ప్రజాస్వామ్య దేశంగా భారతదేశం రూపుదిద్దుకోవడానికి భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్ నేతృత్వంలో భారత రాజ్యాంగం రూపొందించి 1950 జనవరి 26న అమలులోకి తీసుకువచ్చి, దేశాన్ని గణతంత్ర దేశంగా మార్చారని తెలిపారు. భారతదేశం గణతంత్ర దేశంగా అవతరించేందుకు కృషి చేసిన జాతిపిత మహాత్మా గాంధీతో పాటు స్వాతంత్ర సమరయోధులు, అమరవీరులు, రాజ్యాంగ నిర్మాతలకు జోహార్లు అర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలనలో భాగంగా వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఆయా సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకున్న అర్హులైన పౌరులు పథకాల ప్రయోజనాలను పొందుతున్నారని చెప్పారు. సమాజంలో అందరికీ స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా రాష్ట్రంలో ఆడపడుచులు, ట్రాన్స్ జెండర్లకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. ఇప్పటి దాకా జోగులాంబ గద్వాల జిల్లాలో 2,61,46,000 మంది మహిళలు బస్సుల్లో ఉచితంగా ప్రయాణించి, రూ.99.14 కోట్లు విలువైన లబ్ది పొందినట్లు తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద వైద్య పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచి అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ పథకంలో భాగంగా జోగులాంబ గద్వాల జిల్లాలో 13,450 మందికి వైద్య సేవలు అందించామని, దీనికి రూ.36.87 కోట్లు వ్యయము చేయడం జరిగిందన్నారు. తెలంగాణలో "రైతు పంట ఋణమాఫీ" పథకంను 18.07.2024న రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించినట్లు తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లాలో 58,113 రైతులకు సంబంధించిన పంట ఋణాలు రూ.513.99 కోట్లు మాఫీ చేయబడ్డాయని తెలిపారు. "రైతు భరోసా" పథకం ద్వారా ఎకరాకు రూ.12,000 చొప్పున రైతులకు పంటలకు ప్రభుత్వం పెట్టుబడి సహాయం అందిస్తోందన్నారు. ఈ పథకం కింద జోగులాంబ గద్వాల జిల్లాలో 1,69,299 రైతులకు రూ.268.84 కోట్లు వారి బ్యాంక్ ఖాతాల్లో జమ అయినట్లు చెప్పారు. 2025-26 ఆర్థిక సంవత్సరంకు సంబంధించి వానాకాలంలో 86 వరి కొనుగోలు కేంద్రాల ద్వారా 14,200 రైతుల నుంచి 97,165 మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు చేసి, రూ.232.13 కోట్లు రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. అదనంగా క్వింటాల్‌కు రూ.500 బోనస్ కింద 29.50 కోట్లు జమ చేశామని తెలిపారు. జిల్లాలో 1 లక్ష 87 వేల 327 రేషన్ కార్డుదారులకు, 6,65,317 మంది సభ్యులకు జనవరి 2026లో 4,174 టన్నుల సన్నబియ్యం రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేయబడిందని తెలిపారు. పేద, బడుగు వర్గాల సొంత ఇంటి కల నెరవేర్చేందుకు "ఇందిరమ్మ ఇండ్లు" పథకం ప్రారంభించబడిందని చెప్పారు. జిల్లాలో ఇప్పటి వరకు 6,405 ఇండ్లు మంజూరు చేయబడగా, 43 ఇండ్లు పూర్తయ్యాయని, మిగతా ఇండ్లు వివిధ దశల్లో ఉన్నట్లు తెలిపారు. అల్పాదాయ వర్గాల కోసం 2024 మార్చిలో ప్రారంభించిన గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించే ఇంటికి ఉచిత వెలుగులు అందజేయడం జరుగుతోందని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 86,243 ఇండ్లకు లబ్ధి చేకూరగా, రూ.2.01 కోట్ల సబ్సిడీ ఇచ్చినట్లు తెలిపారు. ఆడబిడ్డల కోసం ప్రారంభించిన మహాలక్ష్మి పథకంలోని "500 రూపాయలకే వంట గ్యాస్" కార్యక్రమం 2024 ఫిబ్రవరి 27న ప్రారంభమైనట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా జిల్లాలో 95,857 మంది లబ్ది పొందారన్నారు. ఈ పథకానికి ప్రభుత్వం రూ.8.02 కోట్ల సబ్సిడీ అందించినట్లు తెలిపారు. జిల్లాలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ఐడీఓసీ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిస్తుండగా, ప్రజలు ప్రతివారం పెద్ద సంఖ్యలో వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన తమ సమస్యలను అర్జీల రూపంలో సమర్పిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం అందిన అర్జీలపై తక్షణం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల పథకం కింద జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల, సివిల్ పనుల కోసం 460 పాఠశాలల్లో కమిటీలను ఏర్పాటు చేశామని, 450 పాఠశాలలకు పారిశుద్ధ్య నిర్వహణ నిధులు కూడా మంజూరు చేయబడ్డాయని తెలిపారు. సమగ్ర భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టం అమలు చేసి, భూ లావాదేవీలను సులభతరం చేసిందని పేర్కొన్నారు. ప్రభుత్వ భూములను రక్షించడమే కాక, దీర్ఘకాలిక భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం ఇవ్వడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. జిల్లా పోలీసులు శాంతి భద్రతలు పరిరక్షిస్తూ, ప్రజల్లో నమ్మకాన్ని పెంచి, జిల్లాలో పలు నేరాలు తగించినట్లు తెలిపారు. తెలంగాణలో ప్రజా సంక్షేమానికి, అభివృద్ధికి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి, అర్హులైన వారందరికీ సంక్షేమ ఫలాలు, యువతకు ఉపాధి, నైపుణ్యాభివృద్ధి అందిస్తోందని తెలిపారు. అనంతరం రిపబ్లిక్ డే సందర్భంగా గద్వాల బాల భవన్, వివిధ పాఠశాలల చిన్నారులచే నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖలలో పని చేస్తూ ఉత్తమ సేవలు అందించిన అధికారులకు, సిబ్బందికి జిల్లా కలెక్టర్, ఇతర అతిధులు ప్రశంసా పత్రాలు అందజేశారు. జిల్లాలోని మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ.208.87 కోట్ల విలువైన బ్యాంకు రుణాల చెక్కును అందజేశారు. ఎన్జిసి (నేషనల్ గ్రీన్ కోర్) ఆధ్వర్యంలో గ తేడాది నేషనల్ స్టూడెంట్స్ పర్యావరణ కాంపిటీషన్ నిర్వహించగా జిల్లాలోని ధరూర్ జెడ్పిహెచ్ఎస్, గద్వాల ప్రభుత్వ బాలుర, ప్రాక్టీసింగ్, విశ్వేశ్వరయ్య పాఠశాలల విద్యార్థులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నందుకు సంబంధిత డైరెక్టర్ నుంచి పంపించిన ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలను ఆయా పాఠశాలల యాజమాన్యాలకు అందజేశారు.



అలాగే జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ముఖ్య అతిథులు బహుమతులు అందజేశారు. వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సంబంధిత శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, అదనపు కలెక్టర్లు లక్ష్మీ నారాయణ, నర్సింగ్ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రగాఢ సానుభూతి తెలిపినఎమ్మెల్యే విజయుడు

**అలంపూర్, వుదయం**



జోగులాంబ గద్వాల జిల్లా ఆలంపూర్ నియోజకవర్గం అయిజ పట్టణ కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద నిన్న డాన్స్ మాస్టర్ సందీప్ (33) గుండెపోటుతో మరణించారు. ఈ విషాద సమాచారం తెలుసుకున్న ఆలంపూర్ శాసనసభ్యులు విజయుడు సందీప్ ఇంటికి చేరుకుని భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వేమారెడ్డి, ఆర్. కిషోర్, అంజి, దేవరాజు, శ్రీనివాసులు, పరశురాముడు, సోషల్ మీడియా అధ్యక్షుడు మాల వీరేష్, బిఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు మత్తాలి, రవి, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ లోకి పెద్ద ఎత్తున చేరికలు

**గద్వాల, వుదయం**



గద్వాల పట్టణంలోని డికె. బంగ్లాలో 32వ వార్డులోని వివిధ పార్టీల నుండి బీజేపీ పార్టీ లోకి పెద్ద ఎత్తున చేరికలు జరిగాయి. వారికి మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణమ్మ, జిల్లా యువ నాయకురాలు డికె.స్నిగ్ధ రెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీ లో చేర్చుకున్నారు.పార్టీలో సద్దల జ్యోతి, సద్దల కృష్ణ, సద్దల జయన్న, సద్దల నరసింహులు, సద్దలరాజు, వడ్డే తిమ్మన్న, వడ్డే ఈశ్వర్, వడ్డే నాగేష్, రంగస్వామి, నవీన్, పరుష, వీరేశ్,సద్దల శ్రీను, సద్దల రవి తదితరులు చేరినవారు ఉన్నారు. ఈ సందర్భంగా మహబూబ్ నగర్ ఎంపీ డికె. అరుణమ్మ మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాలలో ముందుకెళ్తుందని అన్నారు.కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాలు, పట్టణాల అభివృద్ధి సాధ్యమని అన్నారు. బీజేపీ పార్టీనీ ప్రజలు మరింత ఆదరించాలని ఎంపీ డీకే అరుణ అన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించి, అభివృద్ధి చేసుకుందామని అన్నారు.కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని తెలిపారు. పార్టీ బలోపేతం కోసం అందరి కలసికట్టుగా పని చేయాలని సూచించారు.

# పార్టీ అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**అలంపూర్, వుదయం**



జోగులాంబ గద్వాల జిల్లాఅయిజ పురపాలక ఎన్నికల నేపథ్యంలో ఎఐసిసి కార్యదర్శి, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ నేతలు క్షేత్రస్థాయిలో ప్రచారానికి శ్రీకారం చుట్టారు. సోమవారం రోజున ఐజ పట్టణంలో కేబీఎస్ బ్యాంక్ ఎదురుగా నర్సప్ప టెంపుల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి, మాజీ సింగల్ విండో అధ్యక్షులు పోతుల జనార్దన్ రెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షుడు సంకాపురం రాముడు, మాజీ ఎంపీపీ ఉప్పల ప్రహ్లాద రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీధర్, మాజీ ఎంపీపీ ప్రకాష్ గౌడ్, భూంపురం నరసింహారెడ్డి, కాంగ్రెస్ నాయకులు వార్డులను పర్యటించి వార్డు పెద్దలను, ప్రజలను కలిశారు. అనంతరం వార్డు అభ్యర్థులను 17 వ వార్డు అభ్యర్థి మాల గాయత్రి లక్ష్మణ్, 7 వ వార్డు అభ్యర్థి మాల పవిత్ర ప్రవీణ్, 8 వ వార్డు అభ్యర్థి రాగూర్ తిమ్మప్పని పెద్దల సమక్షంలో ప్రకటించారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు భరత్ నగర్ వాసులు, 17వ వార్డు టీచర్ కాలనీవాసులు, ఏడో వార్డు చౌరస్తా దేవ నగర్, బుడగ జంగాల కాలనీవాసులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బిజ్వారం సబ్ స్టేషన్ లో ఎగరని 77వ ఘనతంత్ర్య జాతీయ జెండా



**గద్వాల, వుదయం**

జోగులాంబ గద్వాల జిల్లామల్దకల్ మండలం బిజ్వారం గ్రామంలో బిజ్వారం 33/11 కెవి సబ్ స్టేషన్ లో ఘనతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని బిజ్వారం సబ్ స్టేషన్ లో వారి సిబ్బంది జాతీయ జెండాను ఎగురవేయకుండా నిమ్మకు నీరెత్తి వ్యవహరిస్తున్నారు. బిజ్వారం గ్రామంలో ప్రతి అంగన్వాడి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక వైద్య చికిత్సలయం మొదలుకొని గ్రామ ప్రజలతో కలిసి గ్రామ పంచాయతీ వరకు ఘనతంత్ర్య జాతీయ జెండా దినోత్సవాన్ని గుర్తించి జెండాను ఎగురవేసిన సమయంలో బిజ్వారం స్థానిక సబ్ స్టేషన్ 33/11 లో మాత్రం జాతీయ జెండా ఎగరకపోవడం గ్రామ ప్రజలు మండి పడుతున్నారు.
జాతీయ జెండాను ఎగరవేయకుండా, గణతంత్ర దినోత్సవాన్ని అగౌరపరుస్తూ, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న సబ్ స్టేషన్ సిబ్బందిని జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి వారిని సస్పెండ్ చేయాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ముంబైలో నారాయణపేట సమాజ్ సేవ సంస్థ ఆత్మీయ సమ్మేళనం దళితుల అభివృద్ధికి కృషి

**నారాయణపేట టౌన్, వుదయం**



ముంబాయిలో స్థాపించిన నారాయణ పేట సమాజ్ సేవా సంస్థ ఆత్మీయ సమ్మేళనం సోమవారం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా అసంస్థ అధ్యక్షుడు కే.నర్సింలు మాట్లాడుతూ దళిత సమాజం అన్ని రంగాల్లో ముందుండాలని అన్నారు. అందుకు సంస్థ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు. ప్రధానంగా పిల్లలను విద్యావంతులను చేసినప్పుడే అన్ని రంగాల్లో రాణించే అవకాశం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణపేటకు చెందిన మాజీ కౌన్సిలర్ సుజాత కృష్ణ, కోఆప్షన్ సభ్యుడు బి.కృష్ణ, ఆశప్ప, కృష్ణప్ప, డి.బాబు, భీమ్రాజ్, సురేష్, నర్సింహ, ఆంజనేయులు ను సంస్థ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సమాజ్ సంస్థ సభ్యులు ఎం.బాల్ రాజ్, సాయిలు, అశోక్, ఉదనప్ప, గోపాల్, చంద్రప్ప, నర్సింహ, కే.ఆశప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**వెల్దండ, వుదయం**

మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాలలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చిన్నారులు వేకువ జాము నే ముస్తాబై గ్రామ పురవీధులలో ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి జెండా ఎగురవేశారు. వెల్దండ గ్రామపంచాయతీ కార్యా లయం ఆవరణలో గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, పోలీస్ స్టేషన్, సీఐ కార్యాలయంలో ఎస్సై కురుమూర్తి, బీసీ హాస్టల్ కేంద్రంలో వార్డెన్ శ్రీరామ్, టిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఆవరణలో మాజీ ఎంపీపీ రామ్ రెడ్డి., ఎంపీడీవో, విద్యుత్ శాఖ, వ్యవసాయ శాఖ, పశుగణాభివృద్ధి శాఖ, రిక్రియేషన్ క్లబ్, మరియు స్వచ్ఛంద సంస్థలు యువజన సంఘాలు ఆధ్వర్యంలో చివరగా తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ కార్తీక్ కుమార్ జెండా ఎగురవేశారు కార్యక్రమంలో నాయకులు మాజీసర్పంచ్ భూపతిరెడ్డి, బచ్చు రామ కృష్ణ, మోతిలాల్ నాయక్, శంకర్ నాయక్, శేఖర్ రెడ్డి, జోగయ్య, తోపాటు పలువురు నాయకులు యువకులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షుడిగా యన్నం శ్రీనివాస్ రెడ్డి

**వెల్దండ, వుదయం**



మండల కేంద్రంలోని రిక్రియేషన్ క్లబ్ నూతన అధ్యక్షునిగా వెల్దండ గ్రామానికి చెందిన వై శ్రీనివాసరెడ్డి నీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని క్లబ్బు లో ఏర్పాటుచేసిన కార్యవర్గ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు కార్యదర్శిగా పూరి శివకుమార్, క్రీడా కార్యదర్శిగా అమర్నాథ్ యాదవ్, లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని క్లబ్ ఆధ్వర్యంలో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన క్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. నిర్వాహకులు సీనియర్ నాయకులు భూపతిరెడ్డి, బచ్చు రామకృష్ణ, వై కృష్ణారెడ్డి, ఆంజనేయులు, శశి పాల్ రెడ్డితో పాటు పలువురు సభ్యులు పాల్గొన్నారు

# ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సేవలు అభినందనీయం

**గద్వాల, వుదయం**



ప్రభుత్వ జూనియర్ కళాశాల మల్దకల్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గత డిసెంబర్లో మల్ద కల్ లో జరిగిన తిమ్మప్ప స్వామి బ్రహ్మోత్సవాలలో భక్తులకు చేసిన సేవలు వెలకట్టలేనివని, మరువలేనివి అని వక్తలు కొనియాడారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు ప్రశంసా పత్రం ప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులు ఆలయ చైర్మన్ ప్రహ్లాద రావు మాట్లాడుతూ వివిధ రాష్ట్రాల నుండి భక్తులు వస్తూ ఉంటారని కొద్దిమందిని పోలీసులు ఉన్నప్పటికీ వారి సేవలు భక్తులకు సరిపడక ఇబ్బందులు పడుతున్న సమ యంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు భక్తు లకు అసౌకర్యం కలగకుండా క్యూలైన్ పాటించేటట్లు, త్రాగునీరు అందించ డం వృద్ధులకు ప్రత్యేక దర్శనం చేయించడం, రద్దీ ఎక్కువ ఉన్నచోట నియంత్రించడం, తప్పిపోయిన చిన్నపిల్లలను తల్లిదండ్రుల దగ్గరికి పోలీసు వారి సహాయంతో చేర్చడం మొదలగు అద్భుతమైన సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటారు. కనుక వారి సేవలు వెలకట్టలేనివి అని కొనియాడారు. ఈ సందర్భంగా ఆలయ కార్య నిర్వహణ అధికారి సత్తి చంద్రారెడ్డి మాట్లాడుతూ వాలంటీర్లు భక్తిశ్రద్ధలతో నియమ నిష్టలతో వారం రోజులపాటు దేవుని సేవకు పాత్రులు కావడం వారి అదృష్టంగా భావించాలని వారికి ఇది క్రమ శిక్షణ ఏకాగ్రతను పెంపొందిస్తుంది అని సూచించారు. అదేవిధంగా సీనియర్ రాజకీయ ప్రముఖులు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్య విద్యార్థులకు చాలా కీలకమైనది.

## జాతీయ జండాను ఎగరవేసిన మాజీ మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్



**గద్వాల, వుదయం**

గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల కేంద్రంలోని బి సి ఎస్ ఆర్ కాంప్లెక్స్ నందు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా ఏర్పాటు చేసిన జాతీయ జెండాను జోగులాంబ గద్వాల్ జిల్లా మాజీ మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ్ల లక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి జాతీయ జండాను ఎగురవేసి ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా మాట్లాడుతూ సర్వసత్తాక, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా భారతదేశం అవతరించిన ఈ శుభ దినోత్సవాన అందరికీ రిపబ్లిక్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగ విలువలు కాపాడాలని, ప్రజాస్వామ్య పరిరక్షణకు పాటు పడాలని కోరుతూ అందరికీ మరొక సారి గణతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.

## ఆకట్టుకున్న చిన్నారుల వేషాదారణలు



**గద్వాల, వుదయం**

గద్వాల పట్టణంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో స్పెషల్ అట్రాక్షన్‌గా దర్శనమిచ్చారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా గద్వాల పట్టణంలోని పుర వీధుల గుండా విద్యార్థులు ప్రభాతబేరి ర్యాలీ నిర్వహించారు. భారత్ మాతాకీ జై... వందేమాతరం.. జై జవాన్ ...జై కిషాన్ అంటూ విద్యార్థులు నినాదాలతో గద్వాల పట్టణం హోరెత్తింది. ఈ సందర్భంగా పలు పాఠశాలల విద్యార్థులు మహాత్మగాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, భగత్ సింగ్, చాచా నెహ్రూ,ఝాన్సీ లక్ష్మీబాయి, అల్లూరి సీతారామరాజు, తదితర స్వాతంత్ర సమరయోధుల వేషాదారణలు పట్టణ ప్రజలను ఆకట్టుకున్నాయి

# సాయి బాబా ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం భారతి నగర్ డివిజన్ ఆదర్శ్ రెడ్డి



పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ ఆదర్శ్ రెడ్డి గారు – భారతి నగర్ డివిజన్ సాయి బాబా ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్నారు పటాన్‌చెరు నియోజకవర్గం, భారతి నగర్ డివిజన్ పరిధిలోని మాక్ సొసైటీ కాలనీలో ఉన్న సాయి బాబా ఆలయంలో నిర్వహించిన వార్షికోత్సవ కార్యక్రమంలో ఈ రోజు పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులతో కలిసి సాయి బాబా ఆశీస్సులు పొందారు.
కార్యక్రమంలో కాలనీ ఆలయ కమిటీ సభ్యులు మల్లేశం, రవీందర్ రెడ్డి, శ్రీలత, స్వరూప, కాలనీ జనరల్ సెక్రటరీ నంద గోపాల్ పాల్గొన్నారు. అలాగే బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దేవేంద్ర చారి గారు, పాటి సత్యనారాయణ గారు, రామకృష్ణ, కాలనీ బీఆర్ఎస్ యువ నాయకులు విజయ్, సుధాకర్, వెంకట్ రెడ్డి, రవి, నర్సింహ, రాజేష్, శ్రీధర్ తదితరులు మరియు కాలనీ నివాసితులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి గారు మాట్లాడుతూ, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, సౌహార్దం, శాంతి వాతావరణాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. కాలనీ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు.. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే జిఎంఆర్


**సంగారెడ్డి జిల్లా,పటాన్చెరు**



డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వ సహకారం.. ప్రజల అండదండలతో పటాన్చెరు నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని పటాన్చెరు డివిజన్ పరిధిలో ఏర్పాటుచేసిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే జిఎంఆర్ పాల్గొన్నారు. జిహెచ్ఎంసి, మైత్రి మైదానం, ఎంపీడీవో, ఎమ్మార్వో, ముదిరాజ్ భవన్ తో పాటు వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మినీ ఇండియాగా పేరుందిన పటాన్చెరు నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని తెలిపారు. వివిధరాష్ట్రాల నుండి ఉపాధి కోసం వచ్చిన ప్రతి ఒక్కరిని కడుపులో పెట్టుకొని చూసుకుంటున్నామని తెలిపారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ లక్ష్యాలను సాధిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా అశ్వాలతో కలిసి 77 మీటర్ల జాతీయ జెండాతో నిర్వహించిన మార్చ్ ఫాస్ట్ అందర్నీ అలరించింది. అనంతరం నియోజకవర్గ పరిధిలోని వివిధ పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, మార్చ్ ఫాస్ట్ అందరినీ అలరించాయి. వివిధ అంశాల్లో విజేతలుగా నిలిచిన పాఠశాలలకు ప్రథమ బహుమతి 20 వేల రూపాయలు, ద్వితీయ బహుమతి 15 వేల రూపాయలు, తృతీయ బహుమతి 10 వేల రూపాయలు, పోటీలో పాల్గొన్న ప్రతి పాఠశాలకు 5000 రూపాయల చొప్పున 4 లక్షల 40 వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ జెడ్పిటిసి జైపాల్, మాజీ కార్పొరేటర్ సపానదేవ్, తహసిల్దార్ హరి బాబు, ఎంపీడీవో యాదగిరి, డీఎస్పీ ప్రభాకర్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి, ఎంఈఓలు నాగేశ్వరరావు నాయక్, రాథోడ, సీఐ వినాయక్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, గూడెం మధుసూదన్ రెడ్డి, పట్టణ పుర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

# కోటి విలువైన 10 టన్నుల నకిలీ హెచ్ టి పత్తి విత్తనాలు పట్టివేత..జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

**నారాయణపేట టౌన్, వుదయం**



నారాయణపేట జిల్లాలో రైతు లను మోసం చేస్తూ నకిలీ ఎచ్ టి పత్తి విత్తనాలను అక్రమంగా విక్రయిస్తున్న వారి పై నారాయణపేట జిల్లా పోలీసులు ఉక్కుపాదం మోపారు. సోమవారం నారా యణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ పత్రిక సమావేశం నిర్వహించి, జిల్లాలో పట్టుకున్న నకిలీ పత్తి విత్తనాల వివరాలను వెల్లడించారు.ఈ నెల 25 న సాయంత్రం నారాయణపేట మండలం బండ గొండ, మద్దూరు మండలం కొత్తపల్లి గ్రామలలో జిల్లా పోలీసులు, టాస్క్ ఫోర్స్ ప్రత్యేక పోలీసు బృందం వ్యవసాయ శాఖ సంయు క్తంగా నిర్వహించిన దాడుల్లో, సుమారు రూ.1 కోటి విలువైన 10 టన్నుల నకిలీ ఎచ్ టి పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.భూనీడు మండలం కొత్తపల్లికి చెందిన వి.బాలకృష్ణ నాయుడు ఎ 1 ముద్దాయి అని, నారాయణపేట మండలం బండగొండ కు చెందిన ఎ2: శశివర్ధన్ నాయుడు అని తెలిపారు.ఈ ఘటనకు సంబంధించి నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ లో ఒక కేసు, మద్దూరు పోలీస్ స్టేషన్ లో మరో కేసు చొప్పున మొత్తం రెండు కేసులు నమోదు చేయబడినట్లు ఎస్పీ తెలిపారు.విచారణలో, నిందితులు నకిలీ ఎచ్ టి పత్తి విత్తనాలను అక్రమంగా రవాణా చేసి, నారాయణపేట జిల్లాలో రైతులకు అధిక ధరలకు విక్రయిస్తూ భారీగా లాభాలు పొందుతున్నట్లు తేలిందన్నారు. ఎ1 నిందితుడు గతంలో మద్దూ రు, నర్వ, దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్ల పరిధిలో కూడా ఇలాంటి నేరాలకు పాల్పడి నట్లు తేలిందన్నారు.

# అట్టహాసంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు...

**జగిత్యాల పరేడ్ గ్రౌండ్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు...**

**జాతీయ జెండా పతాకావిష్కరణ....**

**జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**

**జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**

**జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్**

**విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన 125 మంది ఉద్యోగులకు ప్రశంస పత్రాలు ప్రదానం...**





జగిత్యాల జనవరి 26 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పోలీస్ పరేడ్ గ్రౌండ్లో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా రాష్ట్ర శోభ సంతరించుకుని నిర్వహించబడ్డాయి జాతీయ గీతాలాపనతో సైనిక బ్యాండ్ ల మధ్య జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ఎన్ సి సి పరేడ్ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం దేశ పౌరులకు సమాన హక్కులు బాధ్యతలు కల్పిస్తుందని పేర్కొన్నారు గణతంత్ర దినోత్సవం గురించి క్షుణ్ణంగా వివరించారు జిల్లాలో వ్యవసాయం ఆరోగ్యం విద్య గ్రామీణాభివృద్ధి పౌరసేవలు సంక్షేమ పథకాలు ఇతర విభాగాల్లో సాధించిన పురోగతి పై ఆయన విభాగాల వారీగా ఉపన్యాసించారు వ్యవసాయ రంగంలో రైతులకు మద్దతు ధరలు పంట బీమా సన్న రకం వడ్లకు బోనస్ రైతు సేవా కేంద్రాలు ప్రభావవంతంగా పని చేస్తున్నాయని తెలిపారు ఖరీఫ్?రబీ సీజన్లలో పంటల విస్తీర్ణం పెరిగినట్టు వివరించారు మార్కెట్ యార్డుల్లో ఎం ఎస్ పి చెల్లింపులు పారదర్శకంగా జరిగాయని పేర్కొన్నారు ఆరోగ్య రంగంలో జిల్లాలో పి హెచ్ సి సి హెచ్ సి మాతృ శిశు ఆరోగ్యం అంగన్వాడీ సేవలు సమర్థవంతంగా సాగుతున్నాయని తెలిపారు విద్యా రంగంలో పాఠశాలల మౌలిక సదుపాయాల పెంపు డిజిటల్ బోధన లైబ్రరీలు లాబ్ ల ఏర్పాటుతో విద్యార్థుల అకాడమిక్ వాతావరణం మెరుగుపడినట్టు వివరించారు బాలికల విద్య ప్రోత్సహానికి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు గ్రామీణాభివృద్ధిలో పంచాయతీ రాజ్ వ్యవస్థ బలోపేతం సిసి రోడ్లు డ్రైనేజీలు లైటింగ్ త్రాగునీటి సరఫరా వంటి పౌర సేవలు అమలు అవుతున్నాయని తెలియజేశారు పట్టణాభివృద్ధిలో రోడ్లు స్వచ్ఛ భారత్ కార్యక్రమం ట్యాంకుల పునరుద్ధరణ పారిశుద్ధ్య చర్యలు అమలు అవుతున్నాయని వివరించారు విధుల్లో ప్రతిభ కనబరిచిన వివిధ ఆయా శాఖల ఉద్యోగులకు ప్రశంస పత్రాలు బహుమతులు అందజేశారు ప్రతి ఉద్యోగి విధి నిర్వహణ అంటే పవిత్ర బాధ్యత ప్రజా సేవ అంటే నమ్మకం నిలబెట్టడం అంటూ పేర్కొన్నారు ఉద్యోగులు మరింత బాధ్యతగా విధులు నిర్వర్తించి అభివృద్ధిలో జిల్లాను రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలపాలన్నారు పోలీస్ రెవెన్యూ విద్య ఆరోగ్య మెప్మా గ్రామ పంచాయితీలు డిఆర్డిఎ ఐసిడిఎస్ ఇతర శాఖలు అవార్డులు అందుకున్నాయి

**ప్రభుత్వ శాఖల స్టాళ్లు ప్రధాన ఆకర్షణ**

వ్యవసాయ శాఖ జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ మహిళా పిల్లల దివ్యానీగుల వయోవృద్ధుల ట్రాన్స్ జెండర్ వ్యక్తుల సాధికారత శాఖ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ( మెప్మా ) తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ సంక్షేమ శాఖ జగిత్యాల జిల్లా పోలీస్ వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లు ప్రజల దృష్టిని ఆకర్షించాయి సంక్షేమ ఆరోగ్యం పింఛన్లు వ్యవసాయం విద్య పౌరసరఫరాల పథకాల అమలు వివరాలు గణాంకాలు ఫోటో డాక్యుమెంట్స్ ప్రదర్శించబడగా జిల్లా కలెక్టర్ స్టాళ్లను సందర్శించి శాఖల వారిగా వివరాలు అడిగి తెలుసుకున్నారు అధికారులు ప్రజా ప్రతినిధులు ప్రజలు స్టాళ్లను ఆసక్తిగా తిలకించారు ఈ వేడుకలకు ప్రజా ప్రతినిధులు జిల్లా అధికారులు ప్రజలు విద్యార్థులు పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు బిఎస్ లత బి రాజ గౌడ్ ఆర్డీవో మధు సూదన్ కలెక్టరేట్ ఏవో షాదబ్ హకిమ్ జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు సమబంధిత కార్యాలయాల సిబ్బంది కలెక్టరేట్ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా ప్రజలకు పోలీస్ అధికారులకు సిబ్బందికి 77 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు...

**జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్**





జగిత్యాల జనవరి 26 (వుదయం ప్రతినిధి) 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు ఈసందర్భంగా జిల్లా ప్రజలకు కార్యాలయ అధికారులకు సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల ఫలితమే గణతంత్ర దినోత్సవం అని వారిని ఎప్పుడూ మనం స్మరిస్తూ ఉండాలని వారి త్యాగఫలం ద్వారా మనం ఈరోజు ఇంత స్వేచ్ఛగా స్వతంత్రంగా జీవిస్తున్నామని తెలిపారు మనకు స్వాతంత్రం వచ్చిన తరువాత సమాజంలో ఏ విలువలకు కట్టుబడి ఉండాలి అనేది రాజ్యాంగంలో రూపొందించబడింది తెలిపారు స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం అనే విలువలతో మన రాజ్యాంగం రూపొందించబడిందని ఈ యొక్క రాజ్యాంగానికి కట్టుబడి ప్రతి ఒక్క చట్టం అమలు చేయబడుతుందని తెలిపారు ఈ చట్టాలను అమలు చేసే బాధ్యత అందరికంటే ముందుగా పోలీసు డిపార్ట్మెంట్ పై ఉందని కాబట్టి ఈ యొక్క విలువలను మరొక సారి గుర్తు చేసుకుంటూ ఈ యొక్క విలువలకు కట్టుబడి చట్టాలను అమలు చేస్తామని జిల్లా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తామని తెలిపారు

**ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన పోలీస్ స్టాల్ ప్రదర్శన.**

గణతంత్ర దినోత్సవ సందర్భంగా పోలీస్ పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ లో పోలీస్ శాఖ వారిచే ఏర్పాటు చేయబడిన స్టాల్ డాగ్ స్క్వాడ్ ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి ఈ యొక్క స్టాల్ లో పోలీస్ వ్యవస్థ పని తీరు శాంతి భద్రతల పరిరక్షణ కోసం ఉపయోగించే అధునాతన సాధనాలు పోలీస్ శాఖ అవలంబిస్తున్న సాంకేతిక పరిజ్ఞానం సైబర్ క్రైమ్ షీ టీమ్స్ ఫ్రింగర్ ప్రింట్ కమ్యూనికేషన్ బాబ్ డిస్పోసల్ టీమ్ ఆయుధాల గ్యాలరీ డాగ్ స్క్వాడ్ మొదలగు వాటి పై సవివరంగా తెలియజేసేందుకు ఏర్పాటు చేసిన స్టాల్స్ ల ప్రదర్శన అందరిని ఆకర్షించింది ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటరమణ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్ ఆరిఫ్ అలీ ఖాన్ కిరణ్ కుమార్ సుధాకర్ శ్రీధర్ కరుణాకర్ ఆర్ఎస్ఐ లు హెడ్ క్వార్టర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే సంజయ్



కోరుట్ల జనవరి 26 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ కళుౄ రోడ్డులో గల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## భారత రాజ్యాంగం గొప్పది...

**ప్రతీ పౌరుడు రాజ్యాంగం గౌరవించాలి...**
**టీయూడబ్ల్యూజే(ఐజేయు) అధ్యక్ష కార్యదర్శులు బూరం సంజీవ్ మమ్మద్ అజీమ్**



మెట్ పల్లి జనవరి 26 (వుదయం విలేఖరి) భారత రాజ్యాంగం గొప్పదని ప్రతీ పౌరుడు రాజ్యాంగాన్ని గౌరవించాలని టీయూడబ్ల్యూజే (ఐజేయు) అధ్యక్ష కార్యదర్శులు బూరం సంజీవ్ మమ్మద్ అజీమ్ లు అన్నారు 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా టీయూడబ్ల్యూజే (ఐజేయు) మెట్ పల్లి ప్రెస్ క్లబ్ కార్యాలయంలో అధ్యక్షులు బూరం సంజీవ్ జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు అనంతరం అధ్యక్షులు బూరం సంజీవ్ మమ్మద్ అజీమ్ లు మాట్లాడుతూ ప్రతి పౌరుడు భారత రాజ్యాంగం ని గౌరవించాలని దేశానికి సేవ చెయ్యాలన్నారు భారత దేశం ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగాన్ని కలిగివుందని అన్నారు భారతదేశానికి అతిపెద్ద భారత రాజ్యాంగం అందించడానికి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఎంతగానో కృషి చేశారని వారిని గుర్తు చేసుకున్నారు 1956 జనవరి 26 న మన రాజ్యాంగం అమలు లోకి గొప్ప వ్యక్తుల కృషి వల్ల మనకు స్వేచ్ఛ సమానత్వం హక్కులబించాయని అన్నారు

ఈ కార్యక్రమంలోగౌరవాధ్యక్షులు మాసుల ప్రవీణ్ ఉపాధ్యక్షులు జంగం విజయ్ అఫ్రోజ్ జిల్లా కార్యవర్గ సభ్యులు సాజిద్ పాషా గౌరవ సలహాదారులు దాసం కిషన్ క్యాషియర్ మక్సూద్ జాయింట్ సెక్రెటరీ పుంద్ర శశికాంత్ రెడ్డి పింజర్ శివ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయుద్దీన్ కార్యవర్గ సభ్యులు పొనగాని మహేందర్ కుర్ర రాజేందర్ యానం రాకేష్ రఫీ ఉల్లా సోహెల్ హైమద్ ముత్యాల రమేష్ బొల్లం రాజు మాజీ అధ్యక్షులు ఆగ సురేష్ సభ్యులు ఆదిల్ పాషా రమణ ఏసమేని గణేష్ ఎండి అభిద్ సషీ అమ్ముల ప్రవీణ్ శివకుమార్ పుల్ల శ్రీనివాస్ గౌడ్ చెట్ పల్లి నరేందర్ తదితరులు పాల్గొన్నారు

# కోరుట్ల మెట్పల్లి మున్సిపాలిటీలపై కాంగ్రెస్ జెండా ఎగరవేయాలి...

**ప్రజలతో సత్సంబంధాలు ఉన్నవారికి పార్టీ టికెట్...**
**ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్**
**అభివృద్ధి సంక్షేమ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం...**
**భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**
**కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికి సమచిత స్థానం దక్కుతుంది...**
**సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



కోరుట్ల జనవరి 26 (వుదయం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణ కావేరి గార్డెన్లో మున్సిపల్ ఎన్నికల సమావేశం నిర్వహించారు ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ భారీ నీటిపారుదల శాఖ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సంక్షేమ శాఖ మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్ ను విచ్చేశారు ఈ సందర్భంగా కోరుట్ల పట్టణ శివారులో గల వెటర్నరీ కళాశాల ముందర గల స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం కోరుట్ల పట్టణ కావేరి గార్డెన్లో ఏర్పాటుచేసిన మున్సిపల్ ఎన్నికల సమావేశంలో పాల్గొన్నారు రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు ఆదివారం రాత్రి కోరుట్ల పట్టణంలోని కావేరి గార్డెన్లో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల సమావేశానికి ముఖ్య అతిథిగా మహేష్ కుమార్ గౌడ్ భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లు విచ్చేశారు ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండి అనునిత్యం ప్రజల మధ్య మమేకమై ఉండేవారికి పార్టీ టికెట్ లు దక్కుతాయి అన్నారు టికెట్ రానివారు అధైర్యపడవద్దన్నారు నామినేటెడ్ పదవుల ద్వారా వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు ముఖ్యమంత్రి రేవంత రెడ్డి సంక్షేమ పథకాలతో తెలంగాణ అభివృద్ధికి అనునిత్యం కృషి చేస్తున్నారన్నారు రానున్న మున్సిపల్ ఎన్నికల్లో మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు టికెట్టు దక్కని అభ్యర్థులు నిరుత్సాహ పడవద్దు అన్నారు గత పది సంవత్సరాలు రాష్ట్రంలో ఒక్క రేషన్ కార్డును కూడా గత ప్రభుత్వం మంజూరు చేయలేదని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు మంజూరు చేయడమే కాకుండా రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యాన్ని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు మెట్పల్లిలో కెనాల్ పై బ్రిడ్జి నిర్మాణం కోసం రెండు కోట్ల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు అలాగే కోరుట్ల నియోజకవర్గంలోని చెరువులు కుంటల మరమ్మతులకు కూడా నిధులు మంజూరు చేస్తానని తెలిపారు అనంతరం లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికి తప్పకుండా సముచిత స్థానం దక్కుతుందన్నారు గత పాలకుల నిర్లక్ష్యం వల్ల కోరుట్ల మున్సిపాలిటీలో చాలా సమస్యలు అభివృద్ధికి నోచుకోలేదని వాటిని ఎన్నికల తర్వాత తప్పకుండా పరిష్కరిస్తామన్నారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కోరుట్ల మెట్పల్లి మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగురవేసేలా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కార్యకర్తలకు సూచించారు అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గంలో స్వర్గీయ మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు చేసిన అభివృద్ధి తప్ప గడచిన పది సంవత్సరాలలో గత ప్రభుత్వం చేసింది ఏమీ లేదన్నారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా కోరుట్లలో సుమారు 5000 ఇందిరమ్మ ఇండ్లను స్వర్గీయ రత్నాకర్ రావు హయాంలో మంజూరు చేయడం జరిగిందన్నారు జగిత్యాల జిల్లాకు ఒక్క కార్పొరేట్ పదవి రాలేదని రాబోయే రోజుల్లో అట్టి పదవులు ఇచ్చే విధంగా కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కోరుట్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ అల్లూరి మహేందర్ రెడ్డి మెట్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజిరెడ్డి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడ శ్రీకాంత్ రెడ్డి మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుంద్ర శ్రీనివాస్ రెడ్డి జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ఎల్లాల జలపతి రెడ్డి జిల్లా సేవాదళ్ అధ్యక్షులు నాయిని సురేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి విజయ్ ఆజాద్ సుజిత్ రావు కోరుట్ల మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ లు శీలం వేణుగోపాల్ జయలక్ష్మి అన్నం లావణ్య అనిల్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# 29వ వార్డులో గణతంత్ర దినోత్సవ వేడుకలు..



కోరుట్ల జనవరి 26 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ రెయిన్ బో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా ఇండియన్ ఆర్మీ లో తన సేవలను అందించిన రిటైర్డ్ అయిన ఆర్మీ జవాన్ సంగ కిషోర్ గొల్లపెల్లి భూమేష్ లు జాతీయ జెండా ని ఆవిష్కరించారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో 29వ వార్డు కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న శికారి స్రవంతి గోపికృష్ణ యాటం పద్మ తోట రాజేశం అల్లాడి ప్రవీణ్ గుర్రాల ప్రవీణ్ మామిడాల రామేశ్వరి - మహాదేవ్ లు అందరూ ఒకే చోట పార్టీలకు అతీతంగా పాల్గొని పండుగ వాతావరణం సృష్టించారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి శ్రీనివాస మూర్తి తోగారి చంద్రశేఖర్ ప్రవీణ్ రామగిరి గణేష్ సత్తయ్య యాటం అరుణ్ రెయిన్ బ్రో ఫ్రెండ్స్ యూత్ సభ్యులు రాచకొండ చంద్రశేఖర్ పొట్ట ప్రశాంత్ కట్కూరి రాకేష్ తునికి ప్రశాంత్ గొల్లపెల్లి నాగరాజు మొహమ్మద్ ఉస్మాన్ గౌతమ్ ఉదయ్ నితిన్ హర్షవర్ధన్ అర్జున్ మితిలేష్ ధనుష్ హృతిష్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల కమిటీ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ...







కోరుట్ల జనవరి 26 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ కల్లూర్ రోడ్డులో గల దివ్యాంగుల భవనంలో దివ్యాంగుల కమిటీ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు విచ్చేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ దివ్యాంగులు అన్ని రంగాల్లో ముందు ఉండాలని అలాగే ప్రభుత్వ పథకాలను సక్రమంగా వినియోగించుకోవాలని తెలియజేశారు ఈ సందర్భంగా దివ్యాంగుల కమిటీ నాయకులు జువ్వాడి నర్సింగరావు కు కృతజ్ఞతలు తెలిపి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కోరుట్ల డివిజన్ అధ్యక్షులు వొడ్నాల శ్రీనివాసరావు ఉపాధ్యక్షులు ఇల్లుటపు నాగరాజు కోరుట్ల పట్టణ అధ్యక్షులు చెట్పల్లి ఓం ప్రకాష్ ఉపాధ్యక్షులు సదుల మనోజ్ కోరుట్ల మండల అధ్యక్షులు కట్కం గణేష్ ఉపాధ్యక్షులు మారంపల్లి భూమయ్య కథలాపూర్ మండల అధ్యక్షులు గూగులోత్ రవి నాయక్ ఉపాధ్యక్షులు కొప్పుల భూమయ్య గౌరవాధ్యక్షులు అబ్దుల్ అజీజ్ లంకాదాసరి దేవదాస్ కార్యవర్గ సభ్యులు సాయి నిఖిల్ ల ఇంతియాజ్ నాసిమ్ నజామ్ సాయి శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## నూతన ఆలయాల నిర్మాణానికి విరాళం....

**శ్రీ దత్తాత్రేయ స్వామి శ్రీలలితాంబికా దేవి శ్రీ రమా సహిత సత్యనారాయణ దేవి ఆలయాల నిర్మాణం...**




కోరుట్ల జనవరి 26 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ శ్రీ సాయిరామ దేవాలయ ప్రాంగణంలో నిర్మించనున్న శ్రీ దత్తాత్రేయ స్వామి శ్రీలలితాంబికా దేవి శ్రీ రమ సహిత సత్యనారాయణ స్వామి ఆలయ నిర్మాణంలో భాగంగా లిటిల్ ఫ్లవర్ స్కూల్ అధినేత తుమ్మనపల్లి సత్యనారాయణ భారతి చంద్రప్రకాష్ శోభారాణి రాము లహరిక తల్లిదండ్రులు శాంతమ్మ స్వర్గీయ క్రీస్తు శేషులు తుమ్మనపల్లి లక్ష్మణ్ చిన్న మెట్పల్లి జ్ఞాపకార్థం 1 లక్ష 121 రూపాయలు విరాళంగా సమర్పించారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ పక్షాన వారికి వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బాలయ్య నరసయ్య కార్యవర్గ సభ్యులు గడ్డం కిరణ్ నేమూరి భూమయ్య పెంట అరవింద సదాశివ్, నిమ్మల శ్రీనివాస్ రాచకొండ దేవరాజం కోటగిరి నాగభూషణం చిలువేరి విద్యాసాగర్ శ్రీ దత్తాత్రేయ ఆలయ నిర్మాణ సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఇవి శ్రీనివాస్ రావుకు మెరిటోరియస్ అవార్డు



**హనుమకొండ టౌన్, జనవరి 26 (వుదయం ) :**
హనుమకొండ జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో సోమవారం నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలకవర్గ సభ్యులు మరియు సామాజిక వేత్త ఇ.వి. శ్రీనివాస్ రావు కు హనుమకొండ జిల్లా కలెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షురాలు స్నేహ శబరీష్, వరంగల్ సెంట్రల్ జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ధార కవిత ల చేతుల మీదుగా అందుకున్నారు.ఈ సందర్భంగా ఇ.వి. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, ఈ ప్రశంసా పత్రం ద్వారా తనపై బాధ్యత మరింత పెరిగిందని, అందరి సహకారంతో భవిష్యత్తులో కూడా సమాజ సేవలో మరింత చురుకుగా పాల్గొంటానని తెలిపారు.

# ఫర్టిలైజర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు



**పరకాల జనవరి 26 (వుదయం ):**
పరకాల మండల ఫర్టిలైజర్ పెస్టిసైడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గందె వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి వాడికారి శివాజీ కోశాధికారి యర్ర లక్ష్మణ్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకోగా ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ సీడ్స్ అధ్యక్షులు గందె వెంకటేశ్వర్లు జాతీయ జెండా పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎందరో మహానుభావుల త్యాగఫలమే మన ఈ గణతంత్ర దినోత్సవ వేడుకలు దేశ ప్రజలంతా దేశభక్తిని కలిగి ఉండాలని పరకాల ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల ఫర్టిలైజర్ షాప్ వ్యాపారులు క్రాంతి రమేష్ కొండ్ల రమణయ్య, ఎర్రం వెంకటేశ్వర్లు, శ్రీరామ్ రవీందర్,ఎర్రం రవీందర్, అశ్విని భాస్కర్ కృష్ణమూర్తి ఫర్టిలైజర్స్ సీడ్స్ కంపెనీల ప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.

# కొత్తపేట గ్రామపంచాయతీలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**బయ్యారం,వుదయం,జనవరి 26.**
బయ్యారం మండలం కొత్తపేట గ్రామ పంచాయతీలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా సర్పంచ్ భూక్య ప్రవీణ్ నాయక్ జెండా ఆవిష్కరించారు.గ్రామ పెద్దలు విద్యార్థులు ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొని జండా ఆవిష్కరణలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ ప్రవీణ్ నాయక్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరిస్తూ గ్రామాన్ని అభివృద్ధి దిశగా నడిపించే సంకల్పంతో ముందుకు సాగుతామని ప్రవీణ్ నాయక్ అన్నారు .ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రావి వీరభద్రం,వార్డు సభ్యులు,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కారుబోతుల రామ్మూర్తి,తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు వడ్లమూడి కోటేశ్వరరావు,పెండ్యాల శివయ్య, గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాసమల్ల కృష్ణ కి ఉత్తమ రేడియో గ్రాఫర్ గా అవార్డు



**పరకాల జనవరి 26 (వుదయం ప్రతినిధి):**
పరకాల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రేడియోగ్రాఫర్ గా ఉత్తమ సేవలు అందిస్తున్న రాసమల్ల కృష్ణ ని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మరియు ఉన్నత అధికారులు అవార్డులు ఇచ్చి ఘనంగా సన్మానించడం జరిగింది. పేదల పట్ల చూపిస్తున్న ప్రేమను మరియు వారి సేవలను గుర్తించి అవార్డును అందుకోవడం చాలా ఆనందదాయకంగా ఉంది.

ఇలాగే నిర్విరమంగా , నిరంతరం పని చెస్తానని నా వంతు సహాయసహకారాలు ఎల్లవేళలా అందిస్తానని, ఈ అవార్డును నేను అందుకోవడం ఎంతో సంతోషించాల్సినటువంటి అంశమని తెలిపారు.

# జాతీయ జెండాను ఆవిష్కరించిన బిజెపి మండల అధ్యక్షుడు అశోక్



**ఖానాపురం, జనవరి 26 (వుదయం ప్రతినిది):**
మండల కేంద్రంలోని క్రింది బస్టాండు ఆవరణలోని ఎన్ హెచ్ 365 జాతీయ రహదారి కూడలి వద్ద భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు రాధారపు అశోక్ పార్టీ నాయకులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ప్రధాన కార్యదర్శి అనబతుల విజయ్, బీజేవైఎం మండల అధ్యక్షుడు ఆకుల హేమంత్, మండల నాయకులు కొరిటాల శ్రీనివాస్, రొడ్డ శ్రీకాంత్, శ్యామా మల్లారెడ్డి, రేవన్, అనిల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో రైతు సంక్షేమానికి పెద్దపీట

- పట్టణాలు,గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ.
- అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం,రెండు పడకల గదుల పథకం అమలు.
- దేశంలో ఎక్కడా లేని విధంగా వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ప్రభుత్వం.
- రాష్ట్ర హౌసింగ్, రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.



**మహబూబాబాద్,వుదయం ప్రతినిధి, జనవరి 26.**
దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి అమలు చేయడం జరుగుతుందని ,రైతును రాజు చేయాలనే ఉద్దేశంతోనే రైతులకు సంబంధించి రైతు బీమా, రైతు భరోసా, వివిధ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు, వ్యవసాయ యాంత్రీకరణ లో భాగంగా దాదాపు మూడు కోట్ల వ్యయంతో ఈరోజు మరిపెడ డివిజన్ నందు వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు ,ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం అందుకు నిదర్శనమని, దశలవారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకొనుటకు ఐదు లక్షల నగదు, రెండు పడకల గదుల నిర్మాణం చేపట్టి అందించడం జరుగుతుందన్నారు, ఈ నిర్మాణ పథకంలో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలోస్వయం సహాయక బృందాలలో సభ్యులుగా ఉన్న మహిళలకు వడ్డీ లేని రుణాలను అందించి ఇల్లు నిర్మాణం కోసం ఇతర అవసరాల వ్యాపార అభివృద్ధి కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు,తొర్రూరు పట్టణంలో రెండు పడకల గదుల నిర్మాణం పూర్తి చేసుకున్న బ్లాకులను ఆయన సందర్శించారు సాధ్యమైనంత త్వరగా లబ్ధిదారులకు అందించాలని అందుకు హౌసింగ్ అధికారులు రెవెన్యూ విభాగం సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు,మున్సిపల్ పట్టణ పరిధిలోసుమారు 15 కోట్ల వ్యయంతో అంతర్గత రోడ్ల నిర్మాణం డ్రైనేజీలు, విస్తరణ తదితర పనుల ప్రారంభోత్సవం కోసం భూమి పూజ శంకుస్థాపనలు చేయడం జరిగిందని పట్టణాలు,గ్రామాలు అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి అధిక నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు,ఈ కార్యక్రమంలో ఆయన వెంట ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, పాలకుర్తి ఎమ్మెల్యే మామిండ్ల యశస్విని రెడ్డి, వరంగల్ పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి కడియం కావ్య, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ రెవెన్యూ అనిల్ కుమార్, రెవెన్యూ డివిజనల్ అధికారి గణేష్, మున్సిపల్ కమిషనర్, వ్యవసాయ శాఖ అధికారిని సరిత, సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# అమృత్ సరోవర్ లో జెండా ఆవిష్కరణ

- సర్పంచ్ హసీనా బానో అక్బర్ ఖాన్



**జయశంకర్ భూపాలపల్లి జనవరి 26(వుదయం):**
గ్రామాల్లో దేశభక్తి భావాన్ని పెంపొందించడం లక్ష్యంగా అమృత సరోవర్ లో భాగంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని మహాదేవపూర్ సర్పంచ్ హసీనా భానో అక్బర్ ఖాన్ అన్నారు సోమవారం 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఆమె ఆవిష్కరించారు అనంతరం గ్రామానికి సమీపంలోని అటవీ ప్రాంతంలోని పిల్లకొమ్మలా సమీపంలో ఉన్న నీటి కుంట వద్ద ఏర్పాటుచేసిన జాతీయ జెండాను సర్పంచ్ హసీనాబానో అక్బర్ ఖాన్ ఎగరవేశారు ఈ సందర్భంగా సర్పంచ్ హసీనాబానో అక్బర్ ఖాన్ మాట్లాడుతూ ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ లో భాగంగా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పునరుద్ధరించిన అమృత్ సరోవర్ చెరువుల వద్ద స్వాతంత్ర్య సమరయోధులు లేదా స్థానిక గ్రామ పెద్దలతో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించే విధంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్నారు నీటి సంరక్షణ, దేశభక్తి స్ఫూర్తిని పెంపొందించేలా, గ్రామ పంచాయతీల భాగస్వామ్యంతో ఆర్థిక సంఘం నిధులతో ఈ చెరువుల వద్ద పతాకావిష్కరణ, జాతీయ గీతాలపనతో జాతీయ జెండాకు గౌరవం తెలుపుతు జాతీయ జెండా ఆవిష్కరణ చేయడం జరుగుతుందని అన్నారు ప్రతి అమృత్ సరోవర్ స్థలం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం ద్వారా గ్రామాల్లో దేశభక్తి భావాన్ని పెంపొందించడం కోసం తోడ్పడుతుందని అన్నారు చెరువుల నిర్మాణం వల్ల భూగర్భ జలాలు పెరగడమే కాకుండా, స్థానిక పర్యావరణ పరిరక్షణకు, గ్రామీణ అభివృద్ధికి ఇది ఒక మైలురాయిగా నిలుస్తుందని తెలిపారు 77 ఏళ్ల ప్రజా పాలన వేడుకల స్ఫూర్తితో ప్రతి గ్రామంలోనూ నీటి వనరులను కాపాడుకోవాలనే సందేశాన్ని ఇవ్వడం కోసమే అమృత్ సరోవర్ వేడుకలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కల్పనా, ఉప సర్పంచ్ తుంగల శ్రీజ సంతోష్, వార్డ్ మెంబర్లు అస్రార్ ఖురేషి, పడాల రాజమౌళి, గడ్డం స్వామి, చంద్రశేఖర్, నయుముద్దీన్, మహమ్మద్, పోటు శైలజ వంశీకృష్ణ, తోపాటు గ్రామపంచాయతీ సిబ్బంది కేసర్ సింగ్, రమేష్, కుతుబ్, ఉజరే ఖాన్, సంతు,అంజిబాబు, తోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం మాటలకే పరిమితం..

## పనులు శూన్యం – చల్లా ధర్మారెడ్డి,మాజీ ఎమ్మెల్యే



**పరకాల జనవరి 26 (వుదయం ప్రతినిధి):**
పరకాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయినా ఇప్పటివరకు ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీ కూడా అమలు చేయలేదని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తీవ్రంగా విమర్శించారు.సోమవారం పరకాల పట్టణంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చెప్పేది ఒకటి, చేసేది మరొకటని, వారి పాలన మొత్తం అసత్య ప్రచారాలు, మోసాల పునాదుల మీద నడుస్తోందని ధ్వజమెత్తారు.బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పూర్తయిన అభివృద్ధి పనులకు రంగులు వేసి మళ్లీ ప్రారంభాలు చేయడమే కాంగ్రెస్ పాలనకు పరాకాష్ట అన్నారు. మా ప్రభుత్వంలో వేసిన శిలాఫలకలను ధ్వంసం చేసి కొత్తవి పెట్టి శంకుస్థాపనలు చేయడం తప్ప, పరకాలలో కొత్తగా మంజూరైన అభివృద్ధి పనులు ఒక్కటైనా లేవని స్పష్టం చేశారు.
సంక్షేమ పథకాలు గల్లంతయ్యాయని, కొత్త పెన్షన్లు ఇవ్వకపోగా రెండు నెలల పెన్షన్లు, రైతుబంధు ఎగ్గొట్టి లబ్ధిదారులు, రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు.కేసీఆర్ పాలనలో ఎక్కడా కొరత లేకుండా అందుబాటులో ఉన్న యూరియా కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎందుకు లభించడం లేదో ప్రజలు ఆలోచించాలని సూచించారు.
స్థానిక ఎమ్మెల్యేకు పరకాలలో అభివృద్ధి కనిపించడం లేదని వ్యాఖ్యానించడంపై స్పందిస్తూ, ప్రజల్లో తిరిగితే అభివృద్ధి ఉందో లేదో తెలుస్తుందని ఎద్దేవా చేశారు. ఒకసారి పరకాల ప్రజలను అడిగితేనే నిజం చెబుతారని అన్నారు. రెండేళ్లుగా వంద పడకల ఆసుపత్రి, దామెర చెరువు మినీ ట్యాంక్ బండ్, ఇంటిగ్రేటెడ్ వెజ్ - నాన్ వెజ్ మార్కెట్, డిగ్రీ కాలేజ్ ఎందుకు పూర్తికాలేదో స్థానిక ఎమ్మెల్యే ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. దామెర చెరువులో ఉన్న బోట్ ఎటు పోయిందో కూడా ప్రజలకు వివరించాలని ప్రశ్నించారు.
కాంగ్రెస్ అంటేనే స్కాములు, పర్సంటేజీల ప్రభుత్వం అని వ్యాఖ్యానించిన చల్లా ధర్మారెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి కి, మంత్రులకు పరిపాలనపై పట్టు పూర్తిగా తప్పిందన్నారు. ఏమి చేయాలో తెలియని పరిస్థితిలో ప్రభుత్వం ఉందని విమర్శించారు. మేడారంలో క్యాబినెట్ సమావేశం పెట్టినా జాతర పనులు ఇప్పటికీ పూర్తి కాలేదని, అమ్మవార్ల దర్శనానికి వచ్చే భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయడం లేదని మండిపడ్డారు. ప్రజలు మళ్లీ బిఆర్ఎస్ పాలనను కోరుకుంటున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజలు గుర్రుగా ఉన్నారని అన్నారు. వచ్చే మున్సిపాలిటీ ఎన్నికల్లో పరకాల గడ్డపై గులాబీ జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు సొసైటీ,మార్కెట్ చైర్మన్లు,డైరెక్టర్లు, కో ఆప్షన్లు,బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

# పాఠశాలకు సౌండ్ బాక్స్ సిస్టంను అందించడం అభినందనీయం

## సర్పంచ్ హసీనా బానో అక్బర్ ఖాన్







**జయశంకర్ భూపాలపల్లి జనవరి 26(వుదయం జిల్లా ప్రతినిధి):**
ప్రభుత్వ పాఠశాలకు సౌండ్ బాక్స్ సిస్టంను అందించడం అభినందనీయమని మహాదేవపూర్ సర్పంచ్ హసీనా బానో అక్బర్ ఖాన్ అన్నారు సోమవారం 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు వివిధ రకాల కల్చరల్ కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరిగింది ఇందులో భాగంగా ఆటలు కబడ్డీ,కోకో, వాలీబాల్,క్రికెట్, వ్యాసరచన పోటీలు నిర్వహించుకొని,గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు గ్రామ సర్పంచ్ హసీనా అక్బర్ ఖాన్,ఉపసర్పంచ్ శ్రీజ సంతోష్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా లేసుమ్ డాన్స్ మరియు రకరకాల నృత్యాలు విద్యార్థిని విద్యార్థులు నిర్వహించారు. పాఠశాలకు వచ్చిన అతిథులు అందరికీ మార్చింగ్ విద్యార్థులు గౌరవ వందనం తెలియజేశారు. మరియు బాలబాలికలసే పిరమిడ్ నిర్వహణ అందర్నీ ఆకట్టుకున్నాయి అదేక్రమంలో ఈ కార్యక్రమంలో పాఠశాలలో భాగంగా 199899 10వ తరగతి విద్యాభ్యాసించిన బ్యాచ్ విద్యార్థిని విద్యార్థులు రూపాయలు 34,500 విలువచేసే సౌండ్ సిస్టంను బాలికల ఉన్నత పాఠశాలకు విరాళంగా ఇచ్చారు ఈ సౌండ్ సిస్టంను మహాదేవపూర్ గ్రామ సర్పంచ్ హసీనా అక్బర్ ఖాన్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చదువుకున్న పాఠశాలను గుర్తుంచుకొని పాఠశాల పై ఉన్న అభిమానంతో సౌండ్ బాక్స్ సిస్టం అందించడం అభినందనీయమని 1998 99 పూర్వ విద్యార్థులను అభినందించారు.

విద్యార్థులు బాగా చదువుకొని ఉత్తమ పౌరులుగా ఎదిగి మీరు కూడా సమాజ సేవ చేయాలని అన్నారు. అదే క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సమాజం భాగస్వామ్యం అయినట్లయితే అభివృద్ధి సులభం అన్నారు. పాఠశాలకు సౌండ్ సిస్టమ్ అందించిన దాతలైన జనగామ రజిత ,వెలగందుల నాగభూషణం, అన్కారి కళాధర్, గడ్డం శ్రీనివాస్, ఉదరి గట్టయ్య,దాగం సంతోష్, ఎండి ఉస్మాన్,తడకల జగదీశ్వర్, మేరుగు శ్రీనివాస్,కృతజ్ఞతలు తెలిపారు మీరు అందించిన ఈ వస్తువు సద్వినియోగించుకొని విద్యార్థినీ విద్యార్థులు స్ఫూర్తి పొంది సమాజాభివృద్ధికి భాగస్వామ్యం కావాలన్నారు. పాఠశాల అభివృద్ధికి మీ వంతు సహకారం పాఠశాలకు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పి. సరిత,మడక మధు,పూర్ణిమ,గ్రామ పంచాయతీ వార్డ్ మెంబర్లు,అస్రార్ ఖురేషి, పడాల రాజమౌళి, గడ్డం స్వామి, చంద్రశేఖర్, నయుముద్దీన్, మహమ్మద్, పోటు శైలజ వంశీకృష్ణ, తోపాటు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పింగిళి కళాశాలలో గణతంత్ర వేడుకలు!

- జెండా ఎగురవేసిన ప్రిన్సిపాల్ చంద్రమౌళి



**హనుమకొండ టౌన్, జనవరి 26 (వుదయం ) :**
వడ్డేపల్లి పింగిళి మహిళా కళాశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎన్సిసి కాడేట్స్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రవి అస్తమించని సామ్రాజ్యం అయినా బ్రిటిష్‌వారి నుండి స్వాతంత్రం పొందిన తర్వాత గడిచిన 76సంవత్సరాల్లో దేశం శాస్త్ర సాంకేతిక, వ్యవసాయ పారిశ్రామిక రంగాలలో ఎంతో పురోభివృద్ధి సాధించిందని అతను పేర్కొన్నారు. నేషనల్ క్యాడేట్ కోర్, నేషనల్ సర్వీస్ స్కీం, స్పోర్ట్స్,ఇంగ్లీష్ డిపార్ట్మెంట్ వివిధ డిపార్ట్మెంట్స్ స్టూడెంట్స్ మంచి నైపుణ్యం చూపిన వారికీ మెమంటోస్ సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సుహాసిని, యన్ సీసీ, కేర్ టేకర్ డా సువర్ణ యన్ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్, పీడీ ఇంచార్జి జ్యోతి, డా రేణుక డా అరుణ ఇతర ఫాకల్టీ మెంబెర్స్, బోధనేతర సిబ్బంది, యన్ సీసీ సీనియర్ అండర్ ఆఫీసర్ నవ్య, కాడేట్స్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

# గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న బీజేపీ రాష్ట్రఅధికార



- ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి

**భూపాలపల్లి జనవరి 26 (వుదయం) :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో, బీజేపీ జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషిధర్ రెడ్డి ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషిధర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి విచ్చేశారు.అనంతరం కీర్తి రెడ్డి మాట్లాడుతూ, మొదటగా ప్రజలందరికీ 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ రోజు భారత రాజ్యాంగం ఆమోదించబడిన పవిత్రమైన రోజు అని, భారతదేశ పాలనకు ఆధారభూతమైన రాజ్యాంగాన్ని రూపొందించిన బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గదార్శనిక కృషికి హృదయపూర్వక నివాళులు అర్పిస్తున్నానని తెలిపారు. అలాగే భారత గణతంత్ర రాజ్య ఆవిర్భవానికి కారణమైన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవాల్సిన సమయమిదని అన్నారు. భారతీయుల ఆశలు, ఆకాంక్షలకు ప్రతీకగా నిలిచిన మన రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ, సమానత్వం, ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి ఉంటామని, ఈ గౌరవప్రదమైన రోజున రాజ్యాంగంలో పొందుపరచబడిన ప్రజాస్వామ్య నైతికతను కాపాడుకుంటామని స్పష్టం చేశారు. అలాగే ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో అభివృద్ధి చెందుతున్న వికసిత్ భారత్ నిర్మాణానికి తమ వంతు సహకారం అందిస్తామని కీర్తి రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా మండలం మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సింగారం ఎంపీ యుపిఎస్ పాఠశాలలో గణతంత్ర దినోత్సవం వేడుకలు



**బయ్యారంజనవరి 26 (వుదయం ప్రతినిధి):**
సింగారం ఎంపీ యుపిఎస్ పాఠశాలలో గణతంత్ర దినోత్సవం వేడుకల సందర్భంగా సింగారం సర్పంచ్ సపావట్ రాందాస్ సరస్వతి నాయక్ ఆధ్వర్యంలో పాఠశాలలో విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించడానికి సహకారం అందించారు.గణతంత్ర దినోత్సవం కార్యక్రమానికి పాఠశాలకు హాజరై విద్యార్థులకు బహుమతులు అందించారు.ఈ బహుమతులు అందించుటకు సర్పంచ్ దంపతులు పాఠశాలకు ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయం చేసిన సర్పంచ్ దంపతులకు పాఠశాల తరపున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ గణతంత్ర దినోత్సవ వేడుకలకు పాఠశాల సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, ప్రముఖులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

